బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి 3లో

బీఈడీ పరీక్షల నిర్వహణకు పచ్చజెండా 16లో

ఈనాడు
నల్గొండ
ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

అక్రమార్కులకు పదోన్నతి!



- రంగం సిద్ధం చేస్తున్న డీసీసీబీ
- పాలకవర్గం విదేశీ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- ఇప్పటికే వివాదాలతో పీకల్లోతు కష్టాలు
- అయినా మారని పాలకవర్గం, అధికారుల తీరు

పలు వివాదాలతో బ్యాంకు ప్రతిష్ఠ మసకబారుతున్నా నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఎన్‌డీసీసీబీ) అధికారులు, పాలకవర్గంలో మాత్రం మార్పు రావడం లేదు. ఇప్పటికే బ్యాంకు ఛైర్మన్, డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది బ్యాంకులో అనేక అవకతవకలు, నిధులు దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరో ఆరు నెలల్లో పాలకవర్గ గడువు ముగుస్తున్న నేపథ్యంలో దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకుందామనే ఆలోచనతో డీసీసీబీ పాలకవర్గం, అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈనాడు నల్గొండ - న్యూస్‌టుడే, నల్గొండ గ్రామీణం

అక్రమాలను చక్కదిద్ది, బ్యాంకును సరైన దిశలో నడపాల్సిన అధికారులు, పాలకవర్గ సభ్యులే మళ్లీ అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు. నిధుల దుర్వినియోగం అభియోగాలు ఉన్నప్పటికీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే ప్రక్రియను అధికారులు తాజాగా ప్రారంభించడం కింది స్థాయి ఉద్యోగుల్లో అసంతృప్తికి కారణమవుతోంది. నిబంధనల ప్రకారం సహకార చట్టం సెక్షన్ (51) ప్రకారం అభియోగాలున్న వారికి పదోన్నతులు ఇవ్వడం కుదరదు. అయితే నిబంధనలను తుంగలో తొక్కి నిధుల దుర్వినియోగం మీద ఆరోపణలున్న దాదాపు 21 మంది సిబ్బందికి పదోన్నతులు ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తున్నారని సహచర ఉద్యోగులే ఆరోపిస్తున్నారు. వీరంతా గతంలో దేవరకొండ బ్యాంకులో సుమారు రూ.12 కోట్లు, బీబీనగర్‌లో రూ.60 లక్షలు, నల్గొండలో (మిగతా 7లో)

అధ్యయన యాత్రకు రంగం సిద్ధం



మరో ఆరు నెలల్లో పాలకవర్గం గడువు ముగుస్తుండటంతో విదేశీ పర్యటనకు పాలకవర్గం రంగం సిద్ధం చేసుకుంటోంది. కొంత మంది డైరెక్టర్లపై కేసులు ఉండటంతో పాసుపోర్టుల జారీలో ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో విభేదాలు వీడి ఒకేతాటిపైకి వచ్చిన డైరెక్టర్లు తమలో తాము కొంత మందిపై పెట్టిన కేసులను భేషరతుగా ఉపసంహరించుకున్నారు. దీంతో అందరికీ ఇప్పటికే పాసుపోర్టులు జారీ అయినట్లు తెలిసింది. వీరు అధ్యయన యాత్ర పేరుతో శ్రీలంక, సింగపూర్‌తో సహా మరో రెండు దేశాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. సెప్టెంబరు మొదటి వారంలో పర్యటన షెడ్యూల్ ఖరారవుతుందని సంబంధిత వర్గాలు 'ఈనాడు'కు వెల్లడించాయి. విదేశీ పర్యటనకు మొత్తం 22 మంది డైరెక్టర్లతో సహా కొంత మంది బ్యాంకు ఉన్నతాధికారులు వెళుతున్నట్లు సమాచారం.

స్పందన శూన్యం

అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం వెలుగు చూసి వారమైనా కానరాని ప్రభుత్వ చర్యలు



వెలిమినేడులో రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న టీమాస్ ప్రతినిధులు

వెలిమినేడు (చిట్యాల), న్యూస్‌టుడే: వెలిమినేడులో రైతులకు తెలియకుండా వారి భూములు రాంకీ సంస్థ పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిన ఉదంతంపై చర్యల విషయంలో రెవిన్యూ, పోలీసు యంత్రాంగం నుంచి పెద్దగా స్పందన కనిపించడంలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని 'ఈనాడు-ఈటీవీ' ప్రత్యేక కథనాలతో ఈనెల 10న వెలుగులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన రైతు సంఘం, భూనిర్వాసితుల పోరాట కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక, తదితర సంఘాలు, సీపీఐ, సీపీఎం వంటి రాజకీయ పక్షాలు గ్రామాన్ని సందర్శించి రైతులను కలిసి అక్రమాల వివరాలు తెలుసుకుని, సంబంధిత భూములను పరిశీలించాయి. ఈనెల 18న టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలోని టీమాస్ ప్రతినిధుల బృందం కూడా గ్రామాన్ని సందర్శించింది. ప్రతినిధుల బృందానికి భూముల క్రయవిక్రయాల్లో మధ్యవర్తులుగా వ్యవహరించిన స్థానికుల పేర్లను కూడా రైతులు బహిరంగంగా చెప్పడం గమనార్హం. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్గొండలో సంయుక్త (మిగతా 7లో)

హత్య కేసులో నిందితుల అరెస్ట్

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మిడిమాముల మహేందర్‌రెడ్డిని ఈనెల 14న హత్యచేసిన నిందితులను శనివారం నాంపల్లి సీఐ బాలగంగిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి శ్రీనివాసులు, మహేందర్‌రెడ్డి ఇద్దరు మిత్రులు. శ్రీనివాసులు తమ గ్రామంలో జరుగుతున్న బోనాల పండగకు మహేందర్‌రెడ్డిని ఆహ్వానించారు. దీంతో ఇద్దరు కలిసి రాత్రి సమయంలో మల్లేపల్లి వెళ్లి మద్యం తాగి చికెన్ తీసుకొని ఇంటికి వచ్చారు. శ్రీనివాసులు పని నిమిత్తం బయటివెళ్లి, కొంత సమయం తర్వాత ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో మహేందర్‌రెడ్డి శ్రీనివాసులు భార్యపట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఆయన కంటపడింది. దీంతో శ్రీనివాసులు ఇంట్లోకి రాకుండానే బయటికి వెళ్లి చరవాణి ద్వారా మహేందర్‌రెడ్డికి ఫోన్‌చేసి తాను ఆలస్యంగా వస్తానని, భోజనం చేసి నిద్రపొమ్మని చెప్పాడు. ఎలాగైన మహేందర్‌రెడ్డిని హతమార్చాలని నిర్ణయించుకున్న శ్రీనివాసులు రాత్రి 12 గంటల సమయంలో ఇంటికి వచ్చి మంచంపై పడుకున్న మహేందర్‌రెడ్డిని గొడ్డలితో దారుణంగా నరికి చంపాడు. అనంతరం మహేందర్‌రెడ్డి మృతదేహాన్ని, అతడు పడుకున్న మంచం నవారు, దుస్తులను మహేందర్‌రెడ్డి ఆటోలోనే వేసి మండల పరిధిలోని తుంగపహాడ్ గ్రామ సమీపంలో ఆటోతో సహా రోడ్డు పక్కన వదిలేసి పరారయ్యాడు. ఈ హత్యలో అతనికి అదే గ్రామానికి చెందిన బుషిపాక వెంకటయ్య సహకరించారు. ఈ క్రమంలో శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితులు లొంగిపోయారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులకు తెలియజేశారు. ఈ సంఘటనలో ఉపయోగించిన గొడ్డలిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దేవరకొండ కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ బాలగంగిరెడ్డి తెలిపారు.

జీవం.. గ్రాసం



గుట్టకిందిఅన్నారంలో జీవాల గడ్డి కోసం పెంచుతున్న నర్సరీ

☛ గొర్రెల మేత కోసం అడవిలో ప్రత్యేకంగా సాగు

☛ లబ్ధిదారులకు అందజేయనున్న సుబాబుల్ మొక్కలు

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

జిల్లాలోని గొల్ల, కుర్మ, యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం రాయితీపై గొర్రెలు అందజేసే కార్యక్రమం ప్రారంభించింది. జీవాలను అందిస్తున్నప్పటికీ వాటికి అవసరమయ్యే గడ్డిని సమకూర్చడంలో పెంపకందారులు ఇబ్బందులు పడొద్దని ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే గొర్రెల మేత కోసం స్థాయిలో హెమటా గడ్డిని రక్షిత అటవీ ప్రాంతంలో పెంచాలని అధికారులు నిర్ణయించారు. కొన్నిచోట్ల ఇప్పటికే విత్తనాలు చల్లారు. గొర్రెల పెంపకందారులకు సుబాబుల్ మొక్కలనూ ఇస్తున్నారు.

అనువైన స్థలాల ఎంపిక..

నల్గొండ జిల్లాలో రాయితీపై గొర్రెలు అందించడానికి ప్రభుత్వం 32 వేల యూనిట్లను మంజూరు చేసింది. అంటే సుమారు 6.72 లక్షల గొర్రెలు అన్నమాట. ఒక్కో యూనిట్‌కు 20 గొర్రెలు, ఒక్క పొట్టేలు అందిస్తారు. ఇప్పటివరకు 2,708 యూనిట్లు పంపిణీ చేశారు. మిగిలిన వాటిని విడతల వారీగా ఇవ్వటానికి అధికారులు సమాయత్తం అవుతున్నారు. సమాంతరంగా గడ్డిని పెంచేందుకు చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో గడ్డిని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అనువైన స్థలాలను ఎంపిక చేశారు. ఇందులో గొర్రెలకు అవసరమైన స్థాయిలో హెమటా గడ్డిని పెంచనున్నారు.

ఖాళీ స్థలాల్లో..

ఖాళీ స్థలాల్లో ఉపాధి హామీ పథకం కింద ద్వారా గడ్డి పెంచేలా చర్యలు తీసుకొన్నారు. పండ్లతోటల్లో గడ్డి మొక్కలు పెంచటానికి ఉద్యానశాఖ అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా గడ్డి విత్తనాలు తెప్పిస్తున్నారు.

స్థలాలు ఎంపిక చేశాం..: శాంతారాం, ఎఫ్‌డీవో



ప్రభుత్వ ఆదేశాల మేరకు గొర్రెలకు అవసర మైన గ్రాసం పెంచేందుకు అటవీ ప్రాంతాల్లో అనువైన స్థలాలు ఎంపిక చేశాం. స్థాయిలో హెమటా గడ్డిని 321 హెక్టార్లలో పెంచుతాం. ఇప్పటికే విత్తనాలు కొన్నిచోట్ల విత్తాం. మొలకలు వస్తున్నాయి.

గడ్డిని పెంచుతున్న అటవీ ప్రాంతాలు

రేంజ్	సెక్షన్	ప్రదేశాలు
నల్గొండ	దేవరకొండ	చెర్కుపల్లి
మిర్యాలగూడ	దామరచర్ల	ముల్కచర్ల
సాగర్	వద్దిపట్ల	కొత్తపల్లి
	పెద్దగట్టు	నంబాపురం,
	చిత్రియాల	బాసానిబావితండా
	బొల్లారం	
	కంబాలపల్లి	
	రేకులారం	
	పోగిల్ల	

నాలుగు టన్నులు సిద్ధం..

దేవరకొండ, దామరచర్ల, మిర్యాలగూడ, వద్దిపట్ల, పెద్దగట్టు, చిత్రియాల, కొత్తపల్లి, బొల్లారం, కంబాలపల్లి, రేకులారం, పోగిల్ల తదితర చోట్ల అటవీ భూముల్లోని 321 హెక్టార్లలో గొర్రెలకు సంబంధించిన గడ్డిని పెంచనున్నారు. 20 రోజుల క్రితం నాలుగు టన్నుల స్థాయిలో హెమటా గడ్డి విత్తనాలు ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంచారు. వర్షాలు పడుతుంటే విత్తనాలు జల్లే ప్రక్రియను మొదలుపెడుతారు.

ఇళ్ల వద్ద సుబాబులు..

గొర్రెలు తీసుకున్న లబ్ధిదారుల ఇళ్ల వద్ద సుబాబుల్ మొక్కలను పెంచేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నర్సరీల్లో రెండు లక్షల మొక్కలు పెంచారు. జీవాలు సుబాబుల్ ఆకులను ఇష్టంగా తింటాయి. అందుకని ఈ రకం మొక్కలను నర్సరీల్లో పెంచారు. మూడో విడత హరితహారంలో భాగంగా వీటిని పంపిణీ చేస్తున్నారు. పెంపకందారులకు ఉన్న ఇంటి స్థలాన్ని బట్టి ఎన్ని మొక్కలు అయినా ఇస్తారు. ఇళ్ల పరిసరాల్లోని ఖాళీ ప్రదేశాలలో వాటిని నాటాలి. మొక్కలు పెద్దవైతే వాటి ఆకులు గొర్రెలకు ఆహారంగా ఉపయోగపడతాయి.

22న రెడ్డి వసతి గృహానికి శంకుస్థాపన

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ వైతాళికుడు రాజా బహద్దూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని బుద్వేల్‌లో రెడ్డి వసతిగృహం నిర్మిస్తున్నట్లు ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. దీనికోసం 10 ఎకరాల స్థలంలో రూ.10 కోట్లతో వసతి గృహం, ఇతర భవనాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. శనివారం నల్గొండలోని తన నివాసంలో విలేకరులతో ఎంపీ మాట్లాడారు. నియోజకవర్గ తెరాస ఇన్‌ఛార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, కోటిరెడ్డి, అబ్బగోని రమేష్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



మృతుడు జాగటి చంద్రమౌళి

కొండమల్లేపల్లి, న్యూస్‌టుడే: భార్యాభర్తల మధ్య జరిగిన గొడవతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం తెల్లవారుజామున కొండమల్లేపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.

. స్థానిక పాతూరులో నివాసముంటున్న జాగటి చంద్రమౌళి(28) చందంపేట మండలం గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన సునీతతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల చంద్రమౌళి తరచూ మద్యం తాగి ఇంటికి వస్తుండటంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో శుక్రవారం దంపతులు వాగ్వాదానికి దిగారు. అనంతరం భార్య చెప్పకుండా తన పుట్టింటికి వెళ్లడంతో పాటు చందంపేట మండలం పోలీస్ స్టేషన్‌లో భర్తపై కేసు పెట్టారు. దీంతో మనస్తాపానికి గురైన చంద్రమౌళి ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

బంగారు తెలంగాణ కోసం కేసీఆర్ కృషి: గౌరీశంకర్

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణలో 52శాతంగా ఉన్న బీసీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు, వీరి కుల వృత్తుల జీవన స్థితులను అధ్యయనం చేసే బాధ్యతను ప్రభుత్వం రాష్ట్ర బీసీ కమిషన్‌కు అప్పగించిందని ఆ సంఘం రాష్ట్ర కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్ చెప్పారు. శనివారం కోదాడలోని స్వర్ణకారుల, కార్పెంటర్ల స్థితిగతులపై క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలలో సంచార జాతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉందని, ఇందులో 36 కులాల వారికి నేటికి ధ్రువపత్రాలు, స్థిరనివాసాలు లేక సంచారం చేస్తూ జీవిస్తున్నారన్నారు. వీరిపై సీఎం కేసీఆర్‌కు సంపూర్ణమైన అవగాహన ఉందన్నారు. స్వర్ణకారులు పనిలేక నానా అవస్థలు పడుతున్నారని, వారిని కూడా ప్రభుత్వం ఆధునిక యంత్రాలు అందించి ఉపాధి కల్పించేలా ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు చెప్పారు. అనంతరం పాఠశాలలో వంటగది, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడారు. అంతకు ముందు స్వర్ణకారులు బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యుడు గౌరీశంకర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖాధికారి నరేందర్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. విశ్వబ్రహ్మణ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మం, పాఠశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి, బీసీ వసతి గృహ అధికారులు శ్రీనివాసరెడ్డి, అనంతరాములు, కార్పెంటర్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు సీతారామాచారి, వెలిశాల రాణాప్రతాప్, యోగానందం పాల్గొన్నారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	88–00
రిటైల్	101–00	103–00
డ్రెస్డ్	141–00	149–00
స్కిన్‌లెస్	167–00	175–00

మూసీలో 637.65 అడుగులకు చేరిన నీరు

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు మూసీ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. నీటి మట్టం పెరుగుతుండటంతో రైతన్నల్లో ఆశలు చిగురిస్తున్నాయి. శనివారం నాటికి నీటిమట్టం 637.65 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతం నుంచి 50 క్యూసెక్కుల నీరు వస్తోందని మూసీ అధికారులు చెబుతున్నారు. ఇంకా ఏడు పీట్ల నీరొస్తే మూసీ ప్రాజెక్టు నిండుతుందని రైతులు అంచనాలు వేసుకుని వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు.

సర్వేల్ గురుకులానికి మహర్దశ

రూ.18.61 కోట్లతో నేడు అభివృద్ధి పనుల శంకుస్థాపన

హాజరు కానున్న మంత్రులు కడియం శ్రీహరి, జగదీష్‌రెడ్డి


సర్వేల్ గురుకుల పాఠశాల

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలో సర్వేల్ గురుకుల పాఠశాలకు మహర్దశ పట్టనుంది. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.18.61 కోట్లు మంజూరు చేస్తూ జనవరి 11న ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పాఠశాలలో భవనాలు, డార్మిటరీ, డైనింగ్ హాల్, స్టాపు కోటర్స్, అదనపు తరగతి గదులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులు జరగనున్నాయి. ఆదివారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, విద్యుత్తు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు..

చదువుల తల్లి సర్వేల్ గురుకులం

గురుకుల పాఠశాల వ్యవస్థకు ప్రాణం పోషి దేశానికి మేదావులను అందించిన సరస్వతి నిలయం సర్వేల్ గురుకుల విద్యాలయం. సర్వేల్ గురుకుల పాఠశాల 1971 నవంబర్ 23న ప్రారంభమైంది. గురుకుల విద్యాలయాన్ని పీవీ నర్సింగరావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పరీక్షలు నిర్వహించి మొదట 72 మందిని ఎంపిక చేశారు. గురుకుల విద్యా విధానం మంచి ఫలితాలను సాధిస్తుండటంతో రాష్ట్రంలో తాడికొండ, కొడిదినహళ్లి ప్రాంతాల్లోనూ గురుకులాలను ఏర్పాటు చేశారు. మూడు ప్రాంతాలకే పరిమితం కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ జిల్లాలో గురుకులాలను ఏర్పాటు చేశారు.

క్రమ శిక్షణకు పెట్టింది పేరు

సర్వేల్ గురుకులం క్రమశిక్షణకు పెట్టింది పేరు. తెల్లవారు జామున లేవడంతోనే దినచర్య మొదలవుతోంది. ఉదయాన్నే యోగా, వ్యాయామం చేస్తారు. తర్వాత వ్యక్తిగత పనులు చేసుకుంటారు. ఉదయం గం.7.30 పార్థన, తర్వాత అల్పాహారం, పాలు, పండ్లు అందిస్తారు. మధ్యాహ్నం భోజనం చేస్తారు. విద్యార్థులో భోజన కమిటీ ఉంటుంది. వీరు ఇద్దరు నాణ్యమైన భోజనం వండే విధంగా దగ్గరుండి పర్యవేక్షిస్తారు. మరికొంత మంది స్వయంగా భోజనం వడ్డిస్తారు. గం.4.30 తర్వాత స్టడీ అవర్, సాయంత్రం టీ, లైట్‌గా అల్పాహారం, రాత్రి గం.7 తర్వాత భోజనం, తర్వాత గం.9లోపు స్టడీ అవర్స్ ఉంటుంది. ఈ షెడ్యూల్ అంతా క్రమం తప్పకుండా క్రమ శిక్షణతో ప్రణాళికబద్ధంగా ఉంటుంది.

పూర్వ విద్యార్థుల చేయూత

తాము చదువుకున్న గురుకులానికి చేయూత నివ్వాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు 1989 సంవత్సరంలో సంఘం ఏర్పాటు చేశారు. నాటి ప్రిన్సిపల్ సత్యనారాయణ స్ఫూర్తితో విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇందులో 1,200 మందికి పైగా సభ్యులు ఉన్నారు. ఏటా సమావేశాలు నిర్వహించి ఏడాది వరకు చేపట్టే కార్యక్రమాలు రూపొందిస్తారు.

అఖిలభారత సర్వీసులకు ఎంపిక

సర్వేల్ గురుకుల విద్యాలయంలో చదివిన విద్యార్థులు ఎంతో మంది అఖిల భారత సర్వీసులకు ఎంపికై దేశ వ్యాప్తంగా సేవలను అందిస్తున్నారు. ఇలా ఏ రంగాల్లో చూసినా ఈ పాఠశాల పూర్వ విద్యార్థులే ఉన్నారు. సామాజిక సేవకులుగా జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన మురళీధర్, ఏఎం రెడ్డి ఈ పాఠశాల విద్యార్థులే. కలెక్టర్‌గా దినకర్‌బాబు, ఇలా అనేక మంది దేశ నలుమూలలలో సేవలందిస్తున్నారు.


గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులు

కొత్త రూపు దిద్దుకోనున్న సర్వేల్ గురుకులం

సర్వేల్ గురుకుల పాఠశాల ప్రారంభం దశలో ఉన్న రేకుల షెడ్లలోనే నేటికి విద్యాబోధన జరుగుతోంది. కేవలం ఎనిమిది పక్కా భవనాలు మాత్రమే నిర్మించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి సారిగా ఉపముఖ్యమంత్రి ఓదాలో కడియం శ్రీహరి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఇక్కడి పరిస్థితులను గమనించిన ఆయన ప్రభుత్వం నుంచి గత జనవరిలో 18.61 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేటికి అభివృద్ధి కార్యక్రమాలకు మోక్షం కలిగింది.

రూ.18.61 కోట్లతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు


పాఠశాల భవనసముదాయం గ్రౌండ్ ఫ్లోరుకు రూ.రూ.3,19,51,960, మొదటి అంతస్తుకు రూ.2,01,97,840, ప్రిన్సిపల్ క్వాటర్స్‌కు రూ.19,68,400, డార్మిటరీ బ్లాక్ భవనానికి గ్రౌండ్ ఫ్లోరుకు రూ. 2,22,17,624, స్టాప్ క్వాటర్స్ కోసం రూ.54 లక్షలు, మొదటి అంతస్తుకు రూ.48 లక్షలు కేటాయించారు. అదేవిధంగా నాన్ టీచింగ్ స్టాప్ భవన సముదాయానికి రూ.54 లక్షలు, నాలుగో తరగతి ఉద్యోగుల భవనం నిర్మాణం కోసం రూ. 23,55,084, అతిథి గృహం కోసం రూ.22 లక్షలు, ఆడిటోరియం నిర్మాణానికి రూ.2,47,48,000, వంట గదులు, భోజన హాల్ కోసం రూ.94.54లక్షలు విద్యాలయంలో సీసీరోడ్డు నిర్మాణాలకు రూ.1.5 కోట్లు, మైదానం చదును కోసం రూ.38.88 లక్షలు, ఆట స్థలం మరమ్మతుల కోసం రూ.5లక్షలు, వీధి దీపాల ఏర్పాటకు రూ.26 లక్షలు, ల్యాబ్ సామగ్రి కోసం రూ.16.80 లక్షలు, సాధారణ ఖర్చుల కోసం మరో రూ.30 లక్షలు కేటాయిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి


దురాజ్‌పల్లిలో బ్రాహ్మణ సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, చిత్రంలో కేవీ రమణాచారి తదితరులు

దురాజ్‌పల్లి (చివ్వెంల), న్యూస్‌టుడే: బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దురాజ్‌పల్లి వద్ద లింగమంతుల స్వామి గుడి ఆర్చి ఎదుట నూతనంగా నిర్మించనున్న బ్రాహ్మణుల సదనం భవనం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. తెలంగాణ సమాజంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ జిల్లాలో బ్రాహ్మణ సదనం పేరిట భవనాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ సదనం ఏర్పాటుకు పట్టణానికి చెందిన వైద్యులు, విప్రహిత ఆధ్యాత్మిక సేవా సమితి సూర్యాపేట అధ్యక్షులు ఆదుర్తి రామయ్య సుమారు రూ. కోటి విలువ చేసే ఎకరం భూమిని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. తొలుత భవన నిర్మాణం కోసం భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం విరాళంగా ఇచ్చిన విశాలమైన స్థలాన్ని పరిశీలించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ కేవీ.రమణాచారి, ఎమ్మెల్సీ పురాణం సతీష్, చకిలం అనిల్‌కుమార్, జిల్లా కలెక్టర్ కె.సురేంద్ర మోహన్, సర్పంచి జాటోతు అంబలీ, ఎంపీపీ కల్పగిరి యశోద, జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఏవీ.రమణా రావు, ఎంపీడీవో జె.వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో స్థలదాత డాక్టర్ ఆదుర్తి రామయ్య దంపతులను సన్మానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

స్థలదాతకు సన్మానం

భానుపురి: హైదరాబాద్ తర్వాత మొట్టమొదటగా సూర్యాపేటలోనే బ్రాహ్మణుల భవనానికి రూ.75 లక్షలు కేటాయించి శంకుస్థాపన చేశామని మంత్రి జి.జగదీష్‌రెడ్డి అన్నారు. పేర్కొన్నారు. బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో అందజేస్తున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు సూర్యాపేట కల్యాణ మండపంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. భవనం నిర్మాణానికి ఎకరం స్థలం ఇచ్చిన డా.ఆదుర్తి రామయ్య దంపతులను సత్కరించి అభినందనలు తెలియజేశారు. బ్రాహ్మణుల్లో పేద యువతీయువకులు పోటీ పరీక్షలలో రాణించేందుకు స్టడీ సర్కిల్‌ను, చదువుల్లో రాణించడానికి సంప్రదాయ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దిల్లీలో తెలంగాణ అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి మాట్లాడుతూ బ్రాహ్మణులు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీ రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సీఈవో చంద్రమోహన్, జిల్లా పాలనాధికారి కె.సురేంద్రమోహన్, ఆర్డీవో మోహన్‌రావు, తహసీల్దారు మహమూద్ అలీ, పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్, సూర్యాపేట, ప్రజ్ఞాపూర్, ఖమ్మం స్థలదాతలు డా.ఆదుర్తి రామయ్య, రాంప్రసాద్, హరిబాబు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం


కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు

నీలగిరి, న్యూస్‌టుడే: వర్తమాన జ్ఞాపకాలను బంధించి భవిష్యత్తులో అనుభూతులుగా మార్చుకోవటానికి సజీవ సాక్ష్యం ఫొటోలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పట్టణ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సంఘటనను ఫొటోగా చిత్రీకరిస్తున్న ఫొటోగ్రాఫర్ల కృషిని అభినందించారు. ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, బండారు ప్రసాద్, కరీముల్లా, పడాల శ్రీకాంత్, గౌరిదేవి, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఫొటోగ్రాఫర్లు రక్తదానం చేశారు.

మునుగోడు

'కస్తూర్బా'లో 30 సీట్లు ఖాళీలు

చండూరు, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని కస్తూర్బా పాఠశాల ఎస్‌వో విజయలక్ష్మీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అవకాశం, ఆసక్తి కల్గిన బాలికలు నేరుగా వచ్చి ప్రవేశపొందవచ్చని తెలిపారు.

చేతికర్రల పంపిణీ

తంగడపల్లి(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: తంగడపల్లిలో శనివారం శివసేనా యువజన ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం జడ్పీటీసీ సభ్యుడు బొల్ల శివ, సర్పంచి ముటుకుల్లోజు దయాకరాచారి, చౌటుప్పల్ ఎస్సై చిల్లా సాయిలు, ఉప సర్పంచి అరిగె కిష్టయ్య, ఎం.రమేష్‌గౌడ్, రజీత, మధు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందిస్తున్న ఆర్థిక సహాయం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చౌటుప్పల్‌లో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

అన్నారు. చౌటుప్పల్‌కు చెందిన చిరువెళ్ల యశోదమ్మకు వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.28,000 విలువైన చెక్కును ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, నిరుపేదలు ప్రైవేటు ఆస్పత్రుల్లో అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ధనుంజయ్య, మల్లేశ్‌గౌడ్, రవిగౌడ్, సత్తయ్య, ఎంఎస్ గౌడ్, శంకర్, రవీందర్, జంగయ్య పాల్గొన్నారు.

నేడు మంత్రుల రాక

సర్వేల్(సంస్థాన్ నారాయణపురం): మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో రూ.18 కోట్లతో ఏర్పాటు చేయనున్న భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఆదివారం ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి జగదీష్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ మేరకు శనివారం సర్వేల్ గురుకుల విద్యాలయాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించి శంకుస్థాపన పనులను ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో నలపరాజు రమేష్, నర్సింహ, చౌటుప్పల్ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, కేవీ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

ధర్మోజిగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: ధర్మోజిగూడెం మాజీ సర్పంచి చెరుకు బాలయ్యగౌడ్ అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం బాలయ్యగౌడ్ మృతదేహాన్ని జిల్లా గౌడ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు ముప్పిడి సైదులుగౌడ్, నాయకులు కొండూరు వెంకన్న, బత్తుల లక్ష్మయ్య, గుణగంటి వెంకటేశం, చెరుకు సత్తయ్య, కొయ్యడ సైదులు, జంగారెడ్డి, పెద్దులు, ప్రభాకర్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచిగా గ్రామాభివృద్ధికి, పేదల సమస్యల పరిష్కారానికి పని చేశాడని గుర్తు చేశారు.

నియామకం

చండూరు, న్యూస్‌టుడే: స్థానిక రామసేన యువజన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోటి శివ, ప్రధానకార్యదర్శిగా ఎర్రజెల్ల శివ, ఉపాధ్యక్షులుగా రమేష్, మహేష్, కార్యదర్శిగా వెంకరమణ, కోశాధికారిగా అనిల్, సలహాదారుడిగా వినోద్, కార్యవర్గసభ్యుడిగా సంగెపు శివ, తదితరులు ఎన్నికయ్యారు.

ఉద్యమంలా టీకాల కార్యక్రమం

మునుగోడు, న్యూస్‌టుడే: మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తట్టు, రుబెల్లా కార్యక్రమం ఉద్యమంలా సాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో తట్టు, రుబెల్లా టీకాలను 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులకు వేస్తున్నారు. చొల్లేడులో ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు నర్సింహాగౌడ్, సర్పంచి రవీందర్‌రెడ్డి చిన్నారులకు టీకాలు వేసిన అనంతరం ధ్రువపత్రాలను అందజేశారు. మండల వైద్యాధికారులు డా. శ్రీనివాస్, నర్సింహాగౌడ్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి: జయ జానకి నాయక
శ్రీనివాస: నేనే రాజు నేనే మంత్రి

మీరూ స్పందించండి..

మునుగోడు నియోజకవర్గంలో మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి. వాట్సాప్ నెంబర్లు:

చండూరు: 80085 74384,
సంస్థాన్‌నారాయణపురం : 9848608700
చౌటుప్పల్ : 80085 74968
చౌటుప్పల్ గ్రామీణం: 80085 74387
మునుగోడు: 80085 66199
మర్రిగూడ: 8008574409

అసంపూర్తిగా బస్సు ప్రాంగణ నిర్మాణం

సమస్య: మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో నిర్మించిన బస్‌షెల్టర్ పూర్తిస్థాయి నిర్మాణానికి నోచుకోలేదు. దీంతో ప్రయాణికులకు ఉపయోగకరంగా లేకుండా ఉంది. నిధులు మంజూరుచేసి బస్‌షెల్టర్ నిర్మాణం పూర్తి చేయాలి.

పంపినవారు: రమేష్, కొండూరు,



కొండూరులో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన బస్సు ప్రాంగణం

సమాధానం: ఈ విషయమై పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం.

రామకృష్ణశర్మ, ఎంపీడీవో, మర్రిగూడ
సేకరణ: మర్రిగూడ, న్యూస్‌టుడే:

చిత్తడి రోడ్డుతో అవస్థలు

సమస్య: మండల కేంద్రంలోని ప్రధాన వీధి రోడ్లు వర్షం కురిస్తే చిత్తడిగా మారుతున్నాయి. రోడ్డువెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించగలరు.

పంపినవారు: అన్వర్, మునుగోడు.



మునుగోడులోని చౌరస్తాలో బురదమయంగా ఉన్న రోడ్డు

సమాధానం : ప్రస్తుతం రోడ్డు పనులు సాగుతున్నాయి. త్వరలోనే సమస్య పరిష్కారమవుతోంది.

నర్సింగ్‌రావు, ఆర్అండ్‌బీ ఏఈ
సేకరణ: మునుగోడు, న్యూస్‌టుడే:

కంపచెట్లతో ప్రయాణికుల అవస్థలు

సమస్య: చండూరు నుంచి శిర్థేపల్లికి వెళ్లే మార్గంలో రోడ్డుకు అడ్డంగా కంపచెట్లు పెరిగాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

పంపినవారు: సురేష్, చండూరు.



శిర్థేపల్లికి వెళ్లే మార్గంలో రోడ్డుకు అడ్డంగా పెరిగిన కంపచెట్లు.

సమాధానం: సమస్య పరిశీలించి పరిష్కరిస్తాను.

- రమేష్, పీఆర్ఏఈ, చండూరు.
సేకరణ: చండూరు, న్యూస్‌టుడే

రోడ్డుపై గుంత.. వెళ్లాలంటే తంటా

సమస్య : మండల కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రానికి వెళ్లే దారిలో కొత్తపేట కాలనీ వద్ద ఓ డ్రైనేజీపై వేసిన సీసీ నాణ్యత లేకపోవడంలో ధ్వంసమై పెద్ద గుంత ఏర్పడింది. మరమ్మతు చేయించి సమస్య పరిష్కరించాలి.

పంపించినవారు : బద్దం లింగస్వామి, నారాయణపురం



నారాయణపురంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

సమాధానం : డ్రైనేజీపై సీసీ వేయించి సమస్య పరిష్కరిస్తాం.

రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి
సేకరణ : సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే:

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే: విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలని భాజపా జిల్లా కార్యదర్శి బచ్చునగోని దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఆర్ఐకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని జిలాల్లలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఈ ఉత్సవాలను నిర్వహించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో భాజపా చేనేత సెల్ జిల్లా కన్వీనర్ వంగరి రఘు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, మండల అధ్యక్షుడు దాసోజు వెంకటాచారి, సురపల్లి శివాజి,



నారాయణపురంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

జక్కర్తి బిక్షపతి, గొల్లూరి యాదగిరి, జనగాం నర్సింహ, సుర్వి రాజు పాల్గొన్నారు.

వేతన సవరణ చేయాలి



చౌటుప్పల్‌లో సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం కొనసాగింది. చౌటుప్పల్ మార్కండేయ నగర్‌లోని ఉపతపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ డాక్ సేవక్‌లు గత నాలుగు రోజులుగా బైఠాయించి నిరవధిక సమ్మె చేస్తున్నారు. తమకు వేతన సవరణ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసన తెలిపారు. నరసింహాచార్యులు, మసూద్ షరీఫ్, యాదగిరి, మురళి, బీకోజీ, భార్గవి, భవాని, చంద్రయ్య, బీమన్న, షబ్బీర్, హనుమంతు పాల్గొన్నారు.

మర్రిగూడ: తపాలా కార్యాలయాలల్లో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్స్ (జీడీఎస్‌లు) తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కొనసాగుతుంది. శనివారం మండల పరిధిలోని జీడీఎస్‌లు మర్రిగూడ తపాలా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు ఆర్.కృష్ణయ్య, ఎండీ రెహమత్‌బేగ్, ఎండీ ఆరీఫ్, ఎండీ రఫీక్, ఆర్.శేఖర్, పి.హన్మంతు, ఎండీ నస్రీన్‌బేగం, ఇ. అంజయ్య, యు.వెంకటేష్, ఎన్.ఎట్టయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్‌ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ పిలుపు మేరకు మండల కేంద్రంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శనివారం నాలుగోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ బల్లెం రామస్వామి మాట్లాడారు. ఈ సమ్మెకు సీపీఐ నాయకుడు వీరమల్ల యాదయ్య, సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్టు మాస్టర్స్ వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, చిరంజీవి, వెంకట్ రెడ్డి, పాపిరెడ్డి, కృష్ణస్వామి, పాండు, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, గాలయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

చీకటిమామడి(మునుగోడు, న్యూస్‌టుడే): చీకటిమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో రాజీవ్‌నగర్ గ్రామంలోని వాగు నుంచి ఓ బొలేరో వాహనంలో అక్రమంగా ఇసుకను లోడు చేసుకొని తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాన్ని స్థానిక పోలీస్‌స్టేషనుకు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దారుకు అప్పగించనున్నట్లుగా ఎస్సై రాములు తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రతిరోజు ఈ బొలేరో వాహనంలో వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లుగా గ్రామస్థులు 'న్యూస్‌టుడే' కు తెలిపారు.

అంగన్‌వాడీలకు ఆటల పోటీలు

మునుగోడు, న్యూస్‌టుడే: మునుగోడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు శనివారం ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో జరీనాభేగం మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి పథకం కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయటంతో రాష్ట్రస్థాయిలో కలెక్టర్ గౌరవ ఉప్పల్‌కు తెలంగాణ ఎక్సెపెన్సివ్ అవార్డు రావటం పురస్కరించుకొని ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణంలో వ్యాసచరన, వకృత్వ, కుర్చీల ఆట, కబడ్డీ తదితర పోటీలను నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రంగమ్మ, మదురమ్మ, జయమ్మ, విజయలక్ష్మి, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రొడ్డ అంజయ్య, కీసరి అరుణలు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శనివారం చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై సీపీఎం కార్యకర్తలు ప్రదర్శన జరిపారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా అంజయ్య, అరుణలు మాట్లాడుతూ ఎంతో ఆర్భాటంగా చేసిన నోట్ల రద్దు ఫలితాలు ఇప్పటికీ సామాన్యుల చెంతకు చేరలేదన్నారు. కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సంజీవరెడ్డి, సైదులు, బాలయ్య, ధర్మారెడ్డి, వెంకటేశం, నందీశ్వర్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మునుగోడు

దుస్తుల పంపిణీ

కల్వలపల్లి(మునుగోడు, న్యూస్‌టుడే): కల్వలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఎంపీటీసీ సుంకరబోయిన రాణి, సర్పంచి పగిడిమర్రి వీరమణెమ్మ విద్యార్థులకు అందజేశారు. విద్యాకమిటీ ఛైర్మన్ దాసరి మల్లేష్, ప్రధానోపాధ్యాయులు నీళ్ల అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఛాయాచిత్రాలు.. మధుర జ్ఞాపకాలు



చౌటుప్పల్ ఆస్పత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

చౌటుప్పల్, న్యూస్‌టుడే: చౌటుప్పల్‌లో ఫొటోగ్రాఫర్లు శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. ఫొటోగ్రాఫర్లు మెట్టు రామచంద్రారెడ్డి, వరికుప్పల మహేశ్, ఎలుకరాజు నరేశ్, పొట్ట రవితేజ, నవీన్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కేక్ కోసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు జాజుల లింగస్వామి, కోశాధికారి నూకల లింగస్వామి, కొత్తపల్లి యాదయ్య, సైదులు, కుమారస్వామి, విజయ్ పాల్గొన్నారు.

చండూరు, న్యూస్‌టుడే: ప్రపంచ ఛాయచిత్ర దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో చండూరు ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అధ్యక్షకార్యదర్శులు బొడ్డు సతీష్, ఆడెపు పరమేష్, ఆంజనేయులు, వంశీ, గంగాధర్, భగవంతం, వెంకటాచారి, రాంబాబు, కోటి, రవీంద్రచారి, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.



చండూరులో కేక్ కోస్తున్న ఛాయచిత్రకారులు

ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

చండూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పాత పోలీసుస్టేషన్ వెనుకభాగంలోని ప్రసిద్ధ కోటమైసమ్మ ఆలయ పున:నిర్మాణ పనులను ఎంపీపీ తోకల వెంకన్న సొంత ఖర్చులతో చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు అన్నెపర్తి సంతోషశేఖర్, సర్పంచి కలిమికొండ పారిజాత, రైతు సహకార బ్యాంకు ఛైర్మన్ బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, రావిరాల చందన శ్రీనివాసు, అనిత తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

లక్కారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే: చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలో పలు దుకాణాల్లో శనివారం విజిలెన్స్ సీఐ జి.చరమందరాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. వ్యాపారి ఎస్.శ్రీధర్ వద్ద 17 రాయితీ సిలిండర్లు పట్టుబడ్డాయి. శ్రీధర్ కొంత మంది వ్యక్తుల నుంచి గ్యాస్ పుస్తకాలు తెచ్చి బుకింగ్ చేసి తీసుకుంటాడు. ఆ సిలిండర్లను 5, 3 కేజీల సిలిండర్లలోకి రిఫిల్లింగ్ చేసి విక్రయిస్తున్నాడు. మరో వ్యాపారి డి.రఘు కిరాణ దుకాణంలో 6 క్వింటాల రేషన్ బియ్యం, 2 రాయితీ సిలిండర్లు పట్టుబడ్డాయి. రేషన్‌బియ్యంను, సిలిండర్లను ప్రజల నుంచి కొనుగోలు చేసి బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం, సిలిండర్లను పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసీల్దార్ ఆంజనేయులుకు అప్పగించారు. ఇద్దరిపై 6ఏ కేసును నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై గౌస్, పీసీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

చండూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎరువుల దుకాణాలను వ్యవసాయశాఖ అధికారులతో కలిసి విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. మహాలక్ష్మి ఎరువుల దుకాణంలో అనుమతి పత్రాలు లేకుండా విక్రయాలు చేపడుతున్నట్లుగా గుర్తించారు. రూ. 78వేలు విలువ చేసే 20 సంచుల జింక్, 19 సంచుల మిశ్రమ ఎరువులను సీజ్ చేశారు. దాడుల్లో ఏవో మల్లేషం, విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20న చౌటుప్పల్ విద్యానగర్‌లోని చందన స్కూలులో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి అవ్వారు గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. న్యూరాలజిస్టు గోపాలం శివన్నారాయణ ఈ శిబిరంలో పాల్గొని మూర్ఛ, పక్షవాతం, మధుమేహం, రక్తపోటు సమస్యలున్న రోగులకు వైద్య పరీక్షలు చేస్తారని ప్రకటించారు.

దళితుల అభివృద్ధికి పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్‌కుమార్

చౌటుప్పల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం దళితులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ పెద్ద పీట వేస్తోందని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్‌కుమార్ తెలిపారు. చౌటుప్పల్‌లో శనివారం జరిగిన టీఆర్‌ఎస్వీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ దళిత కుటుంబంలో ఉన్నత విద్యావంతులు ఉండాలనే లక్ష్యంతో కేసీఆర్ కేజీ టు పీజీ విద్యలో భాగంగా గురుకుల విద్యాలయాలను ప్రారంభించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు విదేశాల్లో విద్యాభ్యాసం చేయడానికి రూ.20 లక్షలు ఉపకార వేతనం అందిస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో గడగొట్టి మధు, మనోజ్, సందా శ్రీకాంత్, శివసాయి, ప్రశాంత్, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



లింగారెడ్డిగూడెంలో ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

చౌటుప్పల్, న్యూస్‌టుడే: గ్రామాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేసుకుని, ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత ఏర్పడుతోందని శాసనమండలి సభ్యుడు కర్నె ప్రభాకర్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ శివారు లింగారెడ్డిగూడెంలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో శనివారం జరిగిన ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వారు వేర్వేరుగా హాజరయ్యారు. ఆలయంలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజల్లో, యజ్ఞంలో ముఖ్య అతిథులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తితో కొలిచేవారికి అభయమిచ్చే ఆంజనేయస్వామికి ప్రజలు సమష్టిగా దేవాలయం నిర్మించి, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన చేసుకుని ఊరంతా పండుగ చేసుకోవడం గొప్ప విషయమన్నారు. భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ప్రారంభించారు. ఈ ఉత్సవంలో జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచి బొంగు లావణ్య, బత్తుల వరలక్ష్మి, పొనుగోటి అంజన్‌రావు, అనిత పాల్గొన్నారు.

బోనాల ఉత్సవం.. లింగారెడ్డిగూడెం శివారులోని మర్ల మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. మహిళలు భక్తితో, శాస్త్రోక్తంగా బోనాలను సిద్ధం చేశారు. డప్పులు, డోలు వాయిద్యాలు మోగిస్తూ మహిళలు బోనాలు తలపై ఎత్తుకుని ఊరేగింపుగా శ్రీమర్ల మైసమ్మ, శ్రీముత్యాలమ్మ గ్రామ దేవతల ఆలయాలకు తరలి వెళ్లారు. అమ్మవార్లకు బోనాలను సమర్పించారు.

నాంపల్లి (మర్రిగూడ): దామెర గ్రామంలో శనివారం బోనాల పండగను గ్రామస్థులు జరుపుకున్నారు. అందంగా అలంకరించిన బోనాలను మహిళలను గ్రామంలో ఊరేగింపుగా ముత్యాలమ్మ దేవాలయానికి తీసుకవెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం, కానుకలు సమర్పించారు. ఆదివారం వనవాస కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సర్పంచి టి.శ్రీనివాసచారి, పి.యశోదయ్య, బి.స్వామి, బి.నగేష్, దామెర ఉత్తరయ్య, సత్తయ్య, సైదులు, స్వామి పాల్గొన్నారు.

మునుగోడు: తెలంగాణ సంప్రదాయబద్ధంగా మహిళలు బోనాలను అందంగా తీర్చిదిద్దటం ఎంతో సంతోషకరమని తెరాస జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. శనివారం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని రావిగూడెం గ్రామంలో బోనాల పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

నాంపల్లి (మర్రిగూడ), న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వం గుర్తించిన ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని నాంపల్లి మండల ఏఈవో బి. విజయ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని టీపీ గౌరారం గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తిపంటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తిపంటలో అధిక దిగుబడి సాధించడానికిగాను రైతులకు సూచనలు చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన వెంటనే రసీదు తీసుకోవాలని, ఎలాంటి సందేహం ఉన్నా తమకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది పత్తిపంట ఆశాజనకంగా ఉందని, రైతులు పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం క్లస్టర్ పరిధిలోని తుంగపహాడ్, వడ్డేపల్లి గ్రామాలలోని పంటలను పరిశీలించారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2015 మోడల్ మహీంద్ర మ్యాక్స్‌మో ప్లస్. పూర్తి కండీషన్‌లో గల వాహనము కోదాడలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 77022 05666.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

KVS బ్రదర్స్ వాటర్‌ప్రూఫింగ్: సైడ్‌వాల్స్, సంప్స్, టెర్రస్, వాటర్‌ట్యాంక్స్, బాత్‌రూమ్స్ ఎటువంటి లీకేజైనా కెమికల్స్‌తో చేయబడును. 10సం॥ గ్యారంటీ. ✆ 9666821635.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

SCHOOLS & COLLEGES

కార్పోరేట్ స్కూల్ స్థాపించుటకు నల్గొండ జిల్లాలోని ముఖ్య పట్టణాల నందు బిల్డింగ్ రెంట్‌కు కావాలి. ప్రభుత్వ గుర్తింపు పొంది నడపబడుతున్న స్కూల్స్ ఉన్నా వాటిని కొనగలుగుతాము. బిల్డింగ్స్ మాత్రము రెంట్‌కు తీసుకుంటాము. ఆసక్తిగల వారు సంప్ర: ✆ 9133306715, 9110750287.

FINANCIAL SERVICES

LOANS

4 వీలర్ కార్లు జెసిబిలు, హిటాచిలు, లారీలు, టిప్పర్లు, స్కూల్ బస్‌లు వాటిపై పాతవి/కొత్తవి అతి తక్కువ వడ్డీతో ఫెనాన్స్ ఇవ్వబడును (3Days) SLS Finance Cont: 9440739251, 9177789765.

HEALTH CARE

LAPROSCOPIC

TNR లాపరోస్కోపిక్ హాస్పిటల్. డా॥ T.నాగేశ్వరరావు (జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్). అన్నిరకముల ఆపరేషన్‌లు చేయబడును. కడుపు నొప్పి, అపెండిసైటిస్, ఫైల్స్, హైడ్రోసిల్, హెర్నియా, లివర్ & కిడ్నీ వ్యాధులు. భాస్కర టాకీస్ సెంటర్, నల్లగొండ. సంప్ర॥ ✆ 99595 01027.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

క్రొత్తఇంటి ప్లానులు + స్టీల్‌డిజైన్+ ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్-ప్రకాష్ గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు ✆ 7702013145

PERSONAL INTEREST COURSES

నల్గొండ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్మించబోయే చిత్రాలకు ఆసక్తి ఉన్న నటీనటులు, సహాయ నటులు, సాంకేతిక నిపుణులు అన్ని డిపార్ట్‌మెంట్స్ వారు కావలెను. ✆ 89783 97072.

PAYING GUEST ACCOMODATION

Relax Girls Hostel. A/c, Non A/c ప్రారంభమైనది. విశాలమైన రూమ్స్ & Nutritious ఫుడ్, Full సెక్యూరిటీ, లిఫ్ట్ సౌకర్యం. సంప్ర॥ బ్లూబడ్స్ స్కూల్, విద్యానగర్, సూర్యాపేట. ✆ 70134 89931.

REAL ESTATE

FLAT FOR SALE

కోదాడ పట్టణంలో హుజూర్‌నగర్ రోడ్డు టిచర్స్ కాలనిలో 325 చ॥గ తూర్పు, 325 చ॥గ పడమర పాట్లు అమ్మకమునకు కలదు బ్రోకర్స్‌కు తావు లేదు. ✆ 9703217788, 9989320444

HOUSE FOR SALE

Suryapet APHB Colony Jangam Rd. E/W/S QrNo-17 Suryapet APHB Colony Jammigadda E/W/S QrNo-6 Cont: 9440052975/ 040- 27171103

Duplex Villas HMDA Gated @ Uppal Parvathapur. 22 Acres, 240 Villas, 100' Road, Nr. Banks, Schools, Shoppings etc. ✆ 9347170900

28 లక్షల 50 వేలకు B.B.నగర్ దగ్గరలో HMDA గే॥ కమ్యూనిటిలో Indp 2 BHK ఇంట్లో A/c, T.V, ఫుల్‌ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్. Ph: 9059959696

సూర్యాపేట్‌లో నిర్మలా హాస్పిటల్ వెనుక 38 లక్షలకు ఇల్లు అమ్మకానికి కలదు. మరింత సమాచారం కొరకు సంప్రదించండి: 9000140417

LAND FOR SALE

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం/ పంచాయతీ ముసలమ్మ చెట్టు దగ్గర 5 1/2 ఎకరముల మాగాణి భూమి అమ్మబడును. సంప్ర॥ ✆ 99494 97595.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మందాపురం గ్రామంలో 5ఎకరాల అగ్రికల్చర్ భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి. మన్నె నర్సింహ్మారెడ్డి Ph: 9393044448

ఆర్జాలబావి బైపాస్‌రోడ్డు ఆంధ్రజ్యోతి ఆఫీసు ప్రక్కన స.నెం. 1616లో 1210 గ.ల స్వంత పట్టాభూమి అమ్మబడును. సంప్ర॥ 97042 97917, 98484 62946.

హుజూరునగర్ మెయిన్ రోడ్డున గల విజయలక్ష్మి టాకీస్ 2400 గజాలు అమ్మకానికి కలదు. సంప్రదించండి. 8008499283, 9849068068

PLOT FOR SALE

Nalgonda ArjalaBai behind Venkateshwer Colony, Plot No-9, 277 Sq.Yds 30' Road West Face Price 9000/- Cont: 9951610183, 9491368546

Nature Hills: 100Ac HMDA Layout with L.P.No: @ Ghatkesar & 19km from Uppal, Near I.T.Hub, Loans, Spot Reg. ✆ 9346204344

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

శ్రీగంధంతో శ్రీమంతులు కండి చౌటుప్పల్ టోల్‌గేట్ దగ్గర హైవే ఫేసింగ్ గే॥క॥లో మీ పిల్లల ఉజ్వల భవిష్యత్‌కై శ్రీగంధం చెట్లతో ప్లాట్లు రిసార్ట్సు & EMI: 8297653159.

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

" ముద్ర రిసార్ట్స్ " రామోజీఫిల్మ్ సిటీ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఫాంల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ. Ph: 9505778050.

సూర్యాపేట తాళ్ళగడ్డలో 180 చ॥గ॥ పడమర ఫేస్ స్థలం అన్ని వసతులు గలది అమ్మబడును. నో బ్రోకర్స్, డైరెక్ట్ సంప్రదించండి: ✆ 86398 57955.

చిట్యాలకు దగ్గర్లో ప్రపోస్డ్ 200 Ft రోడ్డుకు ఆనుకొని రామన్నపేట మండల హెడ్‌క్వార్టర్స్, జిల్లాకోర్టు, రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో సాయిబృందావనం వెంచర్లో, ఇళ్ళప్రక్కన 133 గజాలు 2.25 లక్షలు. స్పాట్ రిజిస్ట్రేషన్. ★ గ్రూపుగా కొన్నవారికి స్పెషల్ డిస్కౌంట్ కలదు. Ph: 8008393365

బోనగిరి & యాదగిరిగుట్ట ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఎర్రచందనం మొక్కలతో, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టండి. అధిక లాభాలు పొందండి. తక్కువ సమయంలో కేవలం 1656/- చ॥గ॥ 24 గం॥ సెక్యూరిటీ, లైఫ్‌టైం ఫ్రీ. మెయింటనెన్స్ ✆ 9396677876

భువనగిరి డాల్ఫిన్ హోటల్ దగ్గరగా హైవే ఆనుకొని క్లియర్ టైటిల్‌తో అప్రూవ్డ్ లే అవుట్ నందు 2000 చ॥గ॥ ప్లాట్ నిర్మాణానికి రడీగా కలదు. రెండు 1000 చ॥గ॥ కూడా యివ్వబడును. ✆ 9346853399/ 9347744702

నల్లగొండ పట్టణం, రామగిరి మెయిన్‌రోడ్‌లో చందమామ టవర్స్, Plot No.302 E/F, 980 Sft గల ప్లాట్ అమ్మబడును. ✆ 70130 46940.

COMMERCIAL SPACE FOR SALE

Nalgonda Town 2000 Syds 40000 Sft Const Approx 3 Lacs Rental Income RP Main Road. Cont: Consultant Chandran ✆ 9912247414

నల్లగొండ టౌన్ నటరాజ్ థియేటర్ ప్రక్కన ప్రకాశం బజార్ రోడ్ 300 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర: 90107 56836, 99660 24751.

SHOP FOR SALE

మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న రెడిమెడ్ మెన్స్‌వేర్, మెటీరియల్, ఫర్నీచర్‌తో పాటు అమ్మబడును. షాపు: 56,46. రఘురామ కాంప్లెక్స్, రామగిరి, నల్గొండ. ✆ 97006 66545.

WANTED

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766

JOBS

వంటమనుషులు, హాస్టల్ వర్కర్స్, ఆయాలు, వార్డెన్స్, ప్రైమరీ Sub టీచర్లు వెంటనే కావలెను. సంప్ర: చైతన్య విద్యాలయం, దేవరకొండ. ✆ 91603 62176, 97051 83438.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Wanted Lady Teachers to teach UKG to IIIrd class English, Science, Social & Lady Receptionist (2). Babymoon School, Suryapet. ✆ 98484 33433.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

ప్రముఖ బయోఫర్టిలైజర్స్ కంపెనీ యందు డైరెక్ట్ మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం: 7-10 వేలు. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ✆ 79977 55816, 97041 15361.

విష్ణుప్రియ ఆటోమోటివ్స్, బజాజ్ ఆటోషోరూం, మిర్యాలగూడ, నల్లగొండ, కోదాడ, సూర్యాపేట బ్రాంచ్‌ల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్ కావలెను. సం॥ 91009 05504, 91009 05502.

సాయిశ్రీనివాస హాస్పిటల్, నల్లగొండలో పనిచేయుటకు మరియు ఇంట్లో పనిచేయుటకు ఆయాలు కావలెను. సంప్రదించండి సెల్: 98851 54583.

నల్లగొండలో ప్రముఖ కంపెనీకై మేనేజ్‌మెంట్ స్టాఫ్ కావలెను. Part/Full time Male/Female, Age: 30-65. Q: 10th & above. ✆ 83280 73645.

నల్లగొండలోని నోబుల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు స్టాఫ్ నర్స్ (GNM/ B.Sc Nursing), CT టెక్నీషియన్ మరియు ఆయాలు కాలవెను. ✆ 70363 17703.

నల్లగొండలో ఉచిత శిక్షణ & ఉద్యోగావకాశం ICA & రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 18-26 సం॥ వయస్సు గల 10th పాస్, SC/ST గ్రామీణ నిరుద్యోగ యువకులకు (DDUGKY) టాలీ అకౌంట్‌లో 3 నెలల ఉచిత హాస్టల్‌తో శిక్షణ & job కల్పించబడును. ✆ 99853 43989.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

వికలాంగులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ cont; ✆ 7331103924/9100385290

హైద్రాబాద్‌లో నూతనంగా ప్రారంభంకానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా/ పని చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

సప్తగిరి స్కూల్ UPS E/M. పానగల్ వెంకటేశ్వరస్వామి గుడి ప్రక్కన నందు ప్రి-ప్రైమరీ బోధించుటకు Teacher కావలెను. సంప్ర॥ 97041 81655.

Wanted Teachers for High School all subjects in Suryapet. ✆ 84639 20660, 80748 87407.

టూవీలర్స్ మెకానిక్స్, హెల్పర్స్, వాటర్‌వాష్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. లక్ష్మీసాయి TVS షోరూం, మెట్రో హాస్పిటల్ ప్రక్కన, NH-65, సూర్యాపేట. ✆ 90000 01369.

లేడి రిసెప్షనిస్ట్ కావలెను. అకౌంట్స్ నందు అనుభవం గలవారు సంప్ర॥ ఆయుర్ సౌక్యం ఆయుర్వేద వైద్యశాల, సాయిబాలాజి ఫంక్షన్‌హాల్ ప్రక్కన, సూర్యాపేట. ✆ 95424 29889.

జెంటిల్‌మాన్ బాయ్స్ & మెన్స్‌వేర్. రెడిమెడ్ బట్టల షాపులోకి సేల్స్‌మెన్స్ లోకల్ వారు కావలెను. జీ: 7500- 8000. ఓల్డ్ కలెక్టరేట్ రోడ్డు, SLN స్వామి ఎదురుగా. Ph: 92472 72429.

Wanted Male/ Female Wardens to work in Junior College as full time in Alpha Junior College, Nalgonda. Cont: 99481 05500, 77320 46644.

Wanted Tutors full time/ part time for school and college level. Eligibility: M.Sc/ B.Sc/ B.Tech completed candidates. Contact: 77320 46644, 98486 28045, 97053 05500.

నల్లగొండలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ సొంత టూవీలర్ కలిగినవారు కావలెను. జీతం: Rs.9000- 12000 వరకు కలదు. DTP (తెలుగు & ఇంగ్లీషు) జీతం: Rs.8000- 10,000. స్పీడు టైపింగ్ గల వ్యక్తులు మాత్రమే సంప్రదించగలరు. Ph: 90006 54713.

WANTED JOB

నర్సులు కావలెను. Q: GNM, B.Sc నర్సింగ్ & కంపౌండర్స్ (M) & లేడి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q:Inter ఆపై, మంచి జీతం ఇవ్వబడును. పూర్తి బయోడేటాతో సంప్ర॥ సూర్యాపేట. ✆ 93925 11002.

MARKETING / SALES

JSR గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. Ph: 91217 70203.

Wanted Marketing Executives for a Reputed Photo Album Printing Digital Press Two Wheeler Must. Bhuwanagiri Nalgonda Candidates Prefer ✆ 8977077736/ 9100235553

FACULTY / TEACHERS

Wanted Lecturer to Teach Physics for Junior College @ Shamshabad (Hyderabad) ✆ 9908375566/ 8019571415

CATERING

Five star ఆయుర్వేద కంపెనీ ప్రొడక్ట్‌ను డిస్ట్రిబ్యూట్ చేయుటకు అభ్యర్థులు కావలెను. అందరు అర్హులే, ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రాం కలదు. Cell: 8096491186

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988.

For Advertisement Enquiry

Please Contact to

91770 09937
96528 85838

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శని దేవతా విగ్రహ ప్రతిష్ఠ

భువనగిరి, న్యూస్‌టుడే: శనిత్రయోదశిని పురస్కరించుకుని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయ ప్రాంగణంలోని శనీశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. దత్తాత్రేయ పీఠాధిపతి శంకరానందస్వామి పర్యవేక్షణలో ఆలయ పూజారి కప్పగంతుల నాగరాజుశర్మ ఆధ్వర్యంలో హోమం, తదితర ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. స్వామికి తైలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి సోమేశ్వరాలయంలో శివుడికి అభిషేకం చేశారు. భువనేశ్వరిమాత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి మున్సిపాలిటీ తరపున సహకరిస్తామని కమిషనర్ హామీనిచ్చారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ, సభ్యులు మణికుమార్‌గౌడ్, గొలికర్ కిషన్, మాజీ సభ్యులు సూదగాని ప్రమోద్, శ్రీనివాస్‌గుప్తా, బచ్చు నరేందర్ పాల్గొన్నారు.



పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో శనీశ్వరుడికి తైలాభిషేకం చేస్తున్న దత్తాత్రేయ పీఠాధిపతి శంకరానందస్వామి

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండలోని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన అర్హులైన బీసీ అభ్యర్థులకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, రేంజ్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తును వెబ్‌సైట్ http:///tsbcstudycircles.cgg.gov.in, studycircles.cgg.gov.in లో ఈనెల 21 నుంచి 31 వరకు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటర్, పీజీ మార్కుల ఆధారంగా ఎంపికలు ఉంటాయని చెప్పారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను సెప్టెంబర్ 1న వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని తెలిపారు. ఉచిత శిక్షణ తరగతులు సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు. అభ్యర్థుల గరిష్ఠ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు లోపు ఉండాలని చెప్పారు. ఏదేని కోర్సులో రెగ్యులర్ విద్యార్థిగా ఉన్నవారు, ఏదేని క్యాడర్‌లో ఉద్యోగం చేస్తున్న వారు శిక్షణకు అర్హులు కాదని స్పష్టం చేశారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ధ్రువపత్రాలు, కులం, ఇటీవల తీసిన ఆదాయ ధ్రువపత్రం, పాస్‌ఫోటో, ఆధార్ సంఖ్యతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నియంత్రికల కోసం నిరీక్షణ


భువనగిరిలో మూతపడిన విద్యుత్ నియంత్రికల మరమ్మతు కేంద్రం

- కొనసాగుతున్న కార్మికుల సమ్మె.. నిలిచిన మరమ్మతులు
- హైదరాబాదుకు పంపించి బాగు చేయిస్తున్న అధికారులు
- వసూళ్ల పర్వంలో విద్యుత్తు సిబ్బంది

భువనగిరి పట్టణం - న్యూస్‌టుడే

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యుత్ నియంత్రికల (ట్రాన్స్‌ఫార్మర్) మరమ్మతు కేంద్రాలు మూతపడ్డాయి. గుత్తేదారు కింద పనిచేస్తున్న తమను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ మరమ్మతు కేంద్రాల కార్మికులు సమ్మెకు దిగారు. 20 రోజులుగా సమ్మె కొనసాగుతుండటంలో నిర్వహణపరంగా ఇబ్బందులు మొదలయ్యాయి. తమను విలీనం చేసుకోవాలని, గుత్తేదారు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సమ్మె బాట పట్టారు. సమ్మెను విరమించాలని సంస్థ ఉన్నతాధికారులు, గుత్తేదారులు కార్మికులను పలు దఫాలుగా కోరినా ఫలితం లేకపోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితి చేయిదాటుతోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు స్పెషల్ పర్పస్ మెయింటనెన్స్(ఎస్పీఎం) విభాగం ఉన్నతాధికారులు నిత్యం పోరాటం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ నియంత్రికలను సమకూర్చేందుకు తంటాలు పడ్తున్నారు. కాలిపోయి, మరమ్మతులకు వస్తున్న నియంత్రికల స్థానంలో బాగున్నవి సమకూర్చేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కొంతమేర వారిపై ఒత్తిడి తగ్గించాయి.

తీసుకుంటున్న చర్యలు ఇవి

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారు 176 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల ఒకటో తేదీ నుంచి సమ్మె బాట పట్టారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలోని మూడు జిల్లాల నుంచి రోజుకు 60 నుంచి 80 విద్యుత్ నియంత్రికలు మరమ్మతులకు వస్తున్నాయి. కార్మికుల సమ్మె కారణంగా కేంద్రాలు మూతపడటంతో ఉన్నతాధికారులు హైదరాబాదు పరిసర ప్రాంతాల్లోని నియంత్రికల తయారీ పరిశ్రమలైన రాధిక, తోషిబా కంపెనీల్లో ప్రస్తుతం విద్యుత్ నియంత్రికలకు మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ ప్రక్రియ అధికారులకు భారంగా పరిణమిస్తోంది. ఇప్పటి వరకు రోలింగ్ స్టాక్‌లో ఉన్న నియంత్రికలను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆ నిల్వ అయిపోయింది. దీంతో వచ్చిన నియంత్రికలకు మరమ్మతులు చేయించి తిరిగి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కాలిన విద్యుత్ నియంత్రిక స్థానంలో కొత్తవి ఇచ్చేందుకు 24 నుంచి 36 గంటల వ్యవధి పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి 90 శాతం, గృహ, పరిశ్రమల రంగాల నుంచి 10 శాతం నియంత్రికలు మరమ్మతులకు వస్తున్నాయి. స్థానికంగా మరమ్మతులు నిర్వహించిన పక్షంలో జాప్యం లేకుండా ఉండేది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన పక్షంలో వినియోగదారులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లా పరిధిలోని గణాంకాలు

జిలా	మరమ్మతు కేంద్రాలు	కార్మికుల సంఖ్య
నల్గొండ	10	80
సూర్యాపేట	8	64
యాదాద్రి భువనగిరి	4	32

✧ ఉమ్మడి జిల్లా పరిధిలోని విద్యుత్ నియంత్రికల సంఖ్య	1,06000
✧ మరమ్మతు కేంద్రాలు	22
✧ రోలింగ్ స్టాక్	2,229
✧ హైదరాబాదుకు మరమ్మతులకు పంపినవి	845

సిబ్బంది చేతివాటం

నియంత్రిక కాలితే అక్కడక్కడ విద్యుత్తు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వరినాట్లు వేసిన చోట నియంత్రిక మరమ్మతులకు గురైందంటే అన్నదాతకు తంటాలు ఎదురవుతున్నాయి. నియంత్రిక పనిచేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళితే మరమ్మతు కేంద్రాల సిబ్బంది సమ్మె విషయాన్ని చెబుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయంటే హైదరాబాద్ నుంచి తెప్పించాలని చెబుతూ ఇందుకు చాలా ఖర్చవుతుందని సెలవిస్తున్నారు. దీంతో చేసేదేం లేక సంబంధిత నియంత్రిక పరిధిలోని రైతులు తలా కొంత సొమ్ము జమ చేసుకుని ముట్టజెబుతున్నారు. ఈ వ్యవహారంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నట్లు బాధిత రైతులు వాపోతున్నారు.

నియంత్రికలకు డబ్బులు ఇవ్వొద్దు

వెంకన్న, ఎస్ఈ

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల పేరిట ఎవరికీ డబ్బులు ఇవ్వకూడదు. మరమ్మతు కేంద్రాల్లోని కార్మికుల సమ్మెతో కేంద్రాలు పనిచేయడం లేదు. ఎలాంటి ఖర్చులేకుండా సంస్థ పరంగా ప్రత్యామ్నయ చర్యలు చేపడ్తున్నాం. రైతులు, ఇతర వినియోగదారులు మా సిబ్బందికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరంలేదు. కొందరు రైతులు మా సిబ్బంది పేరు చెప్పి డబ్బు వసూలు చేసుకుంటున్నట్లు దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారంతో సంస్థకు ఎలాంటి సంబంధంలేదు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసిన పక్షంలో నా సెల్‌ఫోన్ నెంబర్ 79010 93549, డీఈ నెంబర్: 94408 13518కు నేరుగా ఫిర్యాదు చేయాలి. దీనిపై విచారణ జరిపి, నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

అవసరాల మేరకు సరఫరా చేస్తున్నాం

శ్రీనివాస్, టీఆర్ఈ, డీఈ, యాదాద్రి

అససరాల మేరకు విద్యుత్ నియంత్రికలను సరఫరా చేస్తున్నాం. వ్యవసాయ రంగం నుంచి ఎక్కువగా విద్యుత్ నియంత్రికలు మరమ్మతులకు వస్తున్నాయి. ఇలాంటి ఇబ్బంది లేకుండా మరుసటి రోజు విద్యుత్ నియంత్రికను ఇస్తున్నాం. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడ్తున్నారు. కార్మికులు సమ్మెను విరమిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.

స్పందన శూన్యం

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్‌కు రైతులు అక్రమాలపై ఫిర్యాదు చేయగా, హైదరాబాద్‌లో సీసీఎల్ఏను టీమాస్ రాష్ట్ర నాయకత్వం కలిసి సమస్యను వివరించింది. అక్రమాలు జరిగినట్లు నిర్ధారిస్తూ సాక్షాత్తు రాంకీ సంస్థ ఎండీ కూడా ఒక ప్రకటన విడుదల చేశారు. ఏజెంట్లే నకిలీ పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని, మూడు మాసాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిన రైతుల భూములను వారిపేరిట బదలాయిస్తామని సంస్థ ప్రకటనలో హామీ ఇచ్చింది. ఈమేరకు 11 మంది రైతులు ఈనెల 9న చిట్యాల పోలీసులకు తమ భూములు రాంకీ గ్రూపు సంస్థ తమకు తెలియకుండా పట్టా చేయించుకుందని, దీనిపై తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఇంత జరిగినా అధికారుల చర్యలు శూన్యంగానే ఉన్నాయి. ఈ విషయమై చిట్యాల తహసీల్దారు సీహెచ్ విశాలాక్షిని శనివారం 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సంబంధిత రికార్డులను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని వీఆర్వోను ఆదేశించామని పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై చిట్యాల ఎస్సై వి. బాలగోపాల్‌ను వివరణ కోరగా 11 మంది కాకుండా ఒక్కరు ఇస్తేనే ఫిర్యాదు అవుతుందని, అయినప్పటికీ గ్రామానికి వెళితే ఎవ్వరూ తమకు ఫిర్యాదు ఇవ్వలేదని పేర్కొనడం గమనార్హం. రైతులకు తెలియకుండా, మృతి చెందిన రైతుల భూములను సైతం బినామీల పేరుతో, బినామీల ఫొటోలు సంతకాలతో జరిగిన రిజిస్ట్రేషన్ల విషయంలో చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పాత్ర కీలకం. ఈ దిశగా విచారణ చేపట్టాల్సి ఉంది.

భూ అక్రమాల వివరాల సేకరణ

వెలిమినేడులో బాధిత రైతుల నుంచి తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీమాస్) శనివారం వివరాలను సేకరించింది. టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు కిళ్లె గోపాల్, టీమాస్ మేధావుల వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్ఎస్ అర్జున్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్‌లతో కూడిన బృందం గ్రామాన్ని సందర్శించింది. పలువురు బాధిత రైతులు బృందాన్ని కలిసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న తమ భూముల వివరాలను, దస్త్రాల నకలు కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట నగేష్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు అరూరి శ్రీనివాస్, వివిధ ప్రజాసంఘాల నాయకులు అరూరి శ్రీశైలం, కర్నాటి అంజిరెడ్డి, సురకంటి మోహన్‌రెడ్డి, అరూరి శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులకు పదోన్నతి!

(మొదటి పేజీ తరువాయి) రూ.కోటి నిధుల దుర్వినియోగంలో కీలక పాత్ర పోషించినట్లు సహకార శాఖ చేసిన దర్యాప్తులో వెల్లడైంది. వీరికి గతంలోనే ఓసారి పదోన్నతి కల్పించారు. ఇప్పుడు మళ్లీ పదోన్నతుల విషయంలో వారిని ఎలా పరిగణనలోకి తీసుకుంటారని సిబ్బంది ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. 10 మేనేజర్ స్థాయి పోస్టులు, 10 అసిస్టెంట్ మేనేజరు స్థాయి పోస్టులు, నాలుగు ఏజీఎం పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయడానికి అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ గతంలోలాగా కాకుండా ప్రస్తుతం మౌఖిక పరీక్ష, పనితీరు ఆధారంగానే నిర్వహిస్తున్నామని చెబుతున్నా.. దాని వెనక అసలు కథ వేరే ఉందని సిబ్బంది ఆరోపిస్తున్నారు.

సస్పెండైన ఉద్యోగికి రెండేళ్లుగా వేతనం!

దేవరకొండ సహకార బ్యాంకులో జరిగిన నిధుల దుర్వినియోగంలో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో గతంలో నల్గొండ సహకార కేంద్ర బ్యాంకులో పనిచేసే ఓ ఉద్యోగిని అధికారులు సస్పెండ్ చేశారు. ఆ ఉద్యోగిపై నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో విచారణ జరిపి ప్రభుత్వానికి అధికారులు నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అయితే వివిధ కారణాలతో విచారణ చేయకపోగా.. మళ్లీ ఆ అధికారిని విధుల్లోకి తీసుకొని రెండేళ్లుగా దొడ్డిదారిన పూర్తి వేతనం చెల్లిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటు పాలకవర్గం..ఇటు అధికారులు ఈ విషయం పట్టించుకోకపోవడం కొసమెరుపు.

మొండి బకాయిల వసూళ్లపై శ్రద్ధ ఏదీ?

ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్న డీసీసీబీలో మొండి బకాయిల కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. పాలకవర్గం ఏర్పడిన నాటికి మునుపు నుంచి ఇప్పటివరకు దాదాపు రూ. 50 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. వీటి వసూలుపై అధికారులు, పాలకవర్గ సభ్యులు శ్రద్ధ చూపడంలేదు. మొండి బకాయిలు ఎక్కువగా ఉండటం వల్లే జిల్లాలో కొత్త శాఖల ఏర్పాటు మందకొడిగా సాగుతున్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. మొండి బకాయిదారుల్లో కొందరు అధికారులు, డైరెక్టర్లకు దగ్గరి బంధువులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కారణాలతోనే వీరు బకాయిల వసూళ్లపై శ్రద్ధ పెట్టడం లేదన్న తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు దీర్ఘకాలిక రుణాల కింద కొంత మందికి బ్యాంకు వాహనాలు ఇచ్చింది. అయితే వాటికి సరైన సమయంలో బీమా చేయించకపోవడంతో...వాహనాలకు ప్రమాదాలు జరిగి ఇప్పటికే బ్యాంకుకు రూ.10 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు బ్యాంకు అధికారులే 'ఈనాడు'కు వెల్లడించడం గమనార్హం.

సహకార సంఘాల విభజనకు కసరత్తు

కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత మూడు జిల్లాల్లోనూ నూతన మండలాలు ఏర్పాటైన నేపథ్యంలో వీటి పరిధిలోనూ ప్రాథమిక సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలోనే సహకార సంఘాల పాలకవర్గం కాలపరిమితి ముగుస్తున్న నేపథ్యంలో సహకార సంఘాల్ని పునర్విభజన చేయాలనే ఆలోచనలో ఉన్నతాధికారులున్నారు. దీనికి క్షేత్రస్థాయి అధికారుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు. కొత్త మండలాల్లో సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి ఇటీవలే ఉన్నతాధికారులకు నివేదికలు సైతం సమర్పించారు.

నిబంధనల ప్రకారమే పదోన్నతులు

- పాండురంగారావు, ఛైర్మన్, డీసీసీబీ

పదోన్నతులన్నీ నిబంధనల ప్రకారమే చేస్తున్నాం. అక్రమార్కులకు పదోన్నతులు కల్పిస్తున్నామనడంలో వాస్తవం లేదు. గతంలో లాగా కాకుండా పనితీరు ఆధారంగానే పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించాం. రాష్ట్ర బ్యాంకు నుంచి ఆదేశాలు రాగానే ప్రక్రియ మొదలుపెడుతాం.

రాష్ట్ర సమరయోధులుగా గుర్తించాలి

నకిరేకల్, న్యూస్‌టుడే: తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను రాష్ట్ర సమరయోధులుగా గుర్తించాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నకిరేకల్ ఆఫీసర్స్‌క్లబ్‌లో నిర్వహించిన సంఘం జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడారు. తొలిదశ ఉద్యమస్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం జరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. నాటి ఉద్యమకారులకు పింఛను సదుపాయం, ఉచిత వైద్యం, బస్సుపాసు, గృహవసతిని కల్పించాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పోతుల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కంది సూర్యనారాయణ, చంద్రారెడ్డి, గజవెల్లి సత్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షునిగా పోతుల మల్లయ్య: తెలంగాణ ఉద్యమకారుల సంఘం నల్గొండ జిల్లా నూతన అధ్యక్షులుగా పోతుల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా తుమ్మురుకోటి సుజాత, ఎండీ.ఖాసీం, శేషరాజు భిక్షమయ్య, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి లింగయ్య, కార్యదర్శులుగా కోటగిరి లక్ష్మినర్సయ్య, లింగంపల్లి జనార్ధన్, పారెపల్లి గురునాధం, మారం గోపాల్‌రెడ్డి, వై.అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఏనుగు బుచ్చిరెడ్డి, ఆడెపు కృష్ణమూర్తి, తుమ్మురుగోటి వనజాత, మలుశెట్టి సోమయ్య, కందాళ లక్ష్మినారాయణరెడ్డి, గుండా కోటేశ్వర్, ఎండీ.ముజఫర్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామరాజు, సంతోష్‌రెడ్డి ప్రకటించారు.


మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామరాజు, వేదికపై జిల్లా అధ్యక్షుడు మల్లయ్య

1న మహాధర్నా

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ మైదానంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు జానయ్య కోరారు. శనివారం కలెక్టరేట్‌లో మహాధర్నా గోడపత్రికలను ఆవిష్కరించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్‌నాయక్, టీఎన్‌జీఓ ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, టీయూటీఎఫ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, టీపీయూఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాపిరెడ్డి, పెంటయ్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

విరిసిన సిరులు



సాగుబడి.. నూతన ఒరవడి

- వ్యవసాయంలో యువరైతుల భిన్న పోకడ
- తక్కువ విస్తీర్ణంలో వివిధ పంటల సాగు
- సత్ఫలితాలిస్తున్న నూతన విధానం

వారంతా యువ రైతులు. సాధారణ, సంప్రదాయ పద్ధతిలో పంటలు సాగు చేసి నష్టాలు కొని తెచ్చుకోవడం ఎందుకని ఆలోచించారు. నూతన కోణంలో సేద్యం చేసి సత్ఫలితాలు సాధిస్తున్నారు.. భిన్నమైన పంటలను వినూత్న పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. ఉత్పత్తులను అందుబాటులో ఉన్న మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధర పొందుతున్నారు. ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ.. విలువైన సమయాన్ని వృథా చేస్తున్నా నేటి రోజుల్లో వ్యవసాయంలోనూ రాణించ వచ్చంటూ తోటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. చిట్యాల మండలానికి చెందిన పలువురు యువ రైతులు.

-చిట్యాల, న్యూస్‌టుడే:

లాభాల మల్లె.. మల్లె

ఉరుమడ్లకు చెందిన యువరైతు ఏరుకొండ నర్సింహ తన కుటుంబం పేరిట పదెకరాల భూమి ఉంది. ఇందులో నాలుగెకరాల్లో నిమ్మ, మూడెకరాల్లో వరి పొలం, ఎకరంలో మల్లె, మరో ఎకరంలో గుమ్మడి సాగు చేస్తున్నారు. ఒకేరకం పంటపై ఆధారపడి నష్టపోకూడదనే ఉద్దేశంతో నాలుగు రకాల పంటలను ఆయన పండిస్తున్నారు. నిమ్మ దిగుబడిని హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తుండగా.. మల్లె, గుమ్మడిని చిట్యాల, రామన్నపేట, నార్కట్‌పల్లి, చౌటుప్పల్ మండలాల్లో విక్రయిస్తున్నారు.



ఉరుమడ్లలో సాగు చేస్తున్న మల్లెతోట

మల్లెను నాలుగేళ్లుగా, గుమ్మడి పంటను రెండేళ్ల సాగు చేస్తున్నారాయన. మార్చి నుంచి మే వరకు మూడు మాసాల్లో వచ్చే మల్లె దిగుబడిపై ఎకరానికి ఖర్చులు మినహాయిస్తే సుమారు రూ.50 వేలు గిట్టుబాటవుతోంది. గుమ్మడి ఎకరానికి 8 నుంచి 10 టన్నుల దిగుబడి వస్తోంది. వంద రోజుల పంటయిన దీనిపై రూ.10 వేలు ఖర్చులు పోను సుమారు రూ.60 వేలు మిగులుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



ఉరుమడ్లలో గుమ్మడి తోట

స్థానిక మార్కెట్‌తో వెసులుబాటు

-ఏరుకొండ నర్సింహ, రైతు, ఉరుమడ్ల



మల్లె, గుమ్మడికి చిట్యాల పరిసరాల్లోనే మార్కెట్ వసతి ఉండటం వెసులు బాటుగా ఉంది. ఒకే రకమైన పంట సాగు చేస్తే.. చీడపీడల బెడదతోపాటు ధరల్లో వచ్చే వ్యత్యాసాలతో నష్టపోయే ప్రమాదం ఉంది. రెండు, మూడు రకాలు సాగు చేస్తే ఓ పంట పోయినా.. మిగతావి ఆదుకుంటాయి. పంట మార్పిడి కూడా పంట దిగుబడిపై ప్రభావం చూపుతుంది.

హరిత పందిరిలో నాణ్యమైన పంట

చిట్యాల పంచాయతీ పరిధిలోని వెంకటాపురానికి చెందిన రైతు ఎ.మధుసూదన్‌రెడ్డి హరితపందిరి (పాలీహౌజ్) నిర్మించి అందులో నాణ్యమైన పంట దిగుబడులు సాధిస్తున్నారు. రెండు ఎకరాల్లో యురోపియన్ దోస, రెండెకరాల్లో క్యాప్సికం, ఎకరం టమాట, మరో ఎకరంలో ఎగుమతి రకం చామంతిని సాగు చేస్తున్నారాయన. ఇది కాకుండా రెండు ఎకరాల్లో సాధారణ పద్ధతిలో బొప్పాయి పండిస్తున్నారు. యురోపియన్ దోస దిగుబడిని ఇప్పటికి నాలుగుసార్లు, క్యాప్సికంను రెండుసార్లు తీశారు. దిగుబడులను తన సొంత వాహనంలో హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్, బోయిన్‌పల్లి మార్కెట్లకు తరలించి విక్రయిస్తున్నారు. ఇతర పంటలతో పోల్చితే పాలీహౌజ్‌లో వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండటంతో నాణ్యమైన దిగుబడిని సాధించి గిట్టుబాటు ధర పొందగలుగుతున్నారు. యురోపియన్ దోస కిలో రూ.12 నుంచి రూ.15 పలుకుతుండగా, క్యాప్సికం రూ.20 నుంచి రూ.25 వరకు గిట్టుబాటవుతోంది. వేసవిలో ఇది రూ.40 వరకు పలికే అవకాశం ఉందంటున్నారాయన. వంద రోజుల పంటగా ఉన్న చామంతి అన్ని ఖర్చులు రూ.ఐదు లక్షల పోగా రూ.10 లక్షల వరకు లాభిస్తోందని మధుసూదన్‌రెడ్డి చెబుతున్నారు.



వెంకటాపురంలో ఏర్పాటు చేసిన హరిత పందిరి



చిట్యాలలో హరిత పందిరిలో సాగవుతున్న యురోపియన్‌రకం దోస

హరితపందిళ్లకు రాయితీ ఇచ్చి ప్రోత్సహించాలి

-ఎ.మధుసూదన్‌రెడ్డి, వెంకటాపురం



పాలీహౌజ్‌లో నాణ్యమైన పంటను తీయొచ్చు. అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం వీటికి ఇచ్చే రాయితీ బడా రైతులకే లాభసాటిగా ఉంది. దీంతో కొద్దిమంది రైతులే ప్రయోజనం పొందుతున్నారు. హరిత పందిళ్ల(గ్రీన్ హౌజ్)కు రాయితీ ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువ మందికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది.

కూరగాయల సాగులో లాభాల రుచి

తాళ్లవెల్లంలకు చెందిన గోపగోని వెంకన్న కుటుంబానికి 16 ఎకరాల భూమి ఉంది. ఇందులో సంప్రదాయంగా నాలుగెకరాల్లో పత్తి, ఐదెకరాల్లో బత్తాయితోపాటు మూడెకరాల్లో దోస, ఎకరం చొప్పున బీర, టమాట, వరిపొలం సాగు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులపై, మార్కెట్లో గిట్టుబాటు ధర ఒడిదొడుకులపై ఆధారపడి పత్తి సాగు చేస్తే ఇంత లాభం వస్తుందనే నమ్మకం లేక, గత అనుభవాల దృష్ట్యా కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇచ్చామని వెంకన్న చెబుతున్నారు. కూరగాయల దిగుబడిని నల్గొండ, చిట్యాల మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నారాయన. ఏడాదిలో ఒక్క పంటనే పత్తి తీయగలిగితే కూరగాయలు సాగు చేస్తే మూడు పంటలు తీయవచ్చు. రోజువారీ కూరగాయల విక్రయాలతో వచ్చే నగదు రైతులకు ఖర్చులకు వెసులుబాటుగా ఉంటుంది.



తాళ్లవెల్లంలలో బీర తోట

ఎనిమిదేళ్లుగా కూరగాయల సేద్యం

-గోపగోని వెంకన్న, తాళ్లవెల్లంల



తొలుత పత్తితోపాటు సరదా కోసం కొద్ది విస్తీర్ణంలో కూరగాయల సాగు చేపట్టాను. వచ్చిన ఆదాయాన్ని పత్తితో పోల్చినపుడు కూరగాయల సాగే మెరుగ్గా కనిపించింది. అందుకే ఎనిమిదేళ్లుగా కూరగాయల సాగు క్రమం తప్పకుండా చేస్తున్నాను. పది ఎకరాల పత్తిలో వచ్చే ఆదాయం ఎకరం విస్తీర్ణంలో కూరగాయలు పండించి సాధించొచ్చు. అందరితోపాటు అవే పంటలు కాకుండా భిన్నంగా వెళ్లినపుడే సత్ఫలితం కనిపిస్తుంది.

రైతులకు అవసరమైన సలహాలు ఇస్తున్నాం

-గోరఖ్‌నాథ్, చిట్యాల ఉద్యానాధికారి.



రైతులు భిన్నంగా సాగు చేస్తున్నారు. వారి వ్యవసాయ క్షేత్రాలను ఎప్పటికప్పుడు సందర్శించి సూచనలు, సలహాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నాం. అవసరాన్ని బట్టి పై అధికారులనూ క్షేత్రస్థాయి సందర్శనకు తీసుకు వస్తున్నాం.

సాహోరే.. సంజన

- గణితం ప్రతిభ పరీక్షలో ప్రథమ స్థానం
- రూ.లక్ష బహుమతి సొంతం



వివిధ ప్రతిభాన్వేషణ పరీక్షల్లో సంజన సాధించిన పతకాలు, జ్ఞాపకాలు, ధ్రువపత్రాలు

నకిరేకల్, న్యూస్‌టుడే: చదివేది ఏడో తరగతి.. వివిధ సంస్థలు నిర్వహించిన గణితం, సైన్స్, ఆంగ్లం ప్రతిభాణ్వేషణ పరీక్షల్లో పలు అవార్డులు సొంతం చేసుకుంది. చదువుల్లో ముందుంటూ.. వివిధ పోటీపరీక్షల్లో ప్రతిభ చూపుతోంది. ఏకంగా రూ.లక్ష బహుమతిని సాధించి అందరి మన్ననలు అందుకుంది... ఇదీ నకిరేకల్‌కు చెందిన ఉపాధ్యాయుడు తుల శ్రీనివాసులు-ఉమాదేవీల కూతురు సంజన ప్రతిభ.

చిన్నారి

వరించిన రూ.లక్ష బహుమతి

ఏపీజే అబ్దుల్ కలాం వెల్ఫేర్ సొసైటీ వారు గత నెలలో నిర్వహించిన 'అఖిల భారత గణితం ప్రతిభా అవార్డు పరీక్ష'లో సంజన పాల్గొంది. వంద మార్కులకు గాను 96 మార్కులు సాధించి అఖిలభారత స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆమెకు ఆ సంస్థ గతనెల 30న హైదరాబాద్‌లో రూ.లక్ష బహుమతిని అందజేసి అభినందించింది.



ఏపీజే అబ్దుల్‌కలాం సంస్థ నుంచి రూ.లక్ష బహుమతిని అందుకుంటున్న సంజన

ఐఏఎస్ కావాలన్నదే లక్ష్యం -తుల సంజన, నకిరేకల్

ఐఏఎస్ చదివి ప్రజలకు సేవచేయాలన్నదే నా జీవిత లక్ష్యం. అందుకోసమే ఇష్టపడి చదువుతున్నాను. అన్ని ప్రతిభాపోటీ పరీక్షల్లో పాల్గొంటున్నాను. బహుమతిగా వచ్చిన ఈ రూ.లక్షను నా పైచదువుల కోసం వినియోగించుకుంటాను. పరీక్షల్లో పాల్గొనే విధంగా అమ్మానాన్న, మా న్యూవిజన్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు.

ఎమ్మెల్యే సన్మానం



చదువుల్లో మంచి ప్రతిభచూపి రూ.లక్ష బహుమతి సాధించిన సంజనను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సన్మానించారు. మరిన్ని విజయాలు సాధించి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపును తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ప్రతిభకు దక్కిన పురస్కారాలు

- 2014 జనవరిలో ఎస్ఎస్‌వో నిర్వహించిన జాతీయ ఇంగ్లిష్ ఒలింపియాడ్ పరీక్షలో తుల సంజన ప్రతిభచూపి ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే నెలలో జేవీరావ్స్ గ్రూప్ నిర్వహించిన టాలెంట్ సెర్చ్ పరీక్షలోనూ పాల్గొని ధ్రువపత్రాన్ని సాధించింది.
- 2015 జనవరి 31న నిర్వహించిన సీవీ రామన్ యంగ్ జీనియస్ పోటీ పరీక్షలో ప్రతిభ చూపి అవార్డు సాధించింది.
- 2015 ఫిబ్రవరిలో నిర్వహించిన 17వ జాతీయ సైన్స్ ఒలింపియాడ్‌లో 429వ ర్యాంకు సాధించింది.
- ఇప్పటి వరకు వివిధ సంస్థలు నిర్వహించిన 15కు పైగా ప్రతిభాన్వేషణ పోటీపరీక్షల్లో పాల్గొన్న ధ్రువపత్రాలు, బంగారు పతకాలు సాధించింది.

స్ఫూర్తి

కొండభీమనపల్లి శ్రీమంతుడు

- గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న వెంకట్‌రెడ్డి
- సొంతూరుపై మమకారంతో ముందడుగు

దేవరకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఊరు మనకేం ఇచ్చిందని కాదు... మనమేం చేశామన్నదే ప్రధానం. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మనవంతుగా సహాయ సహకారాలు అందిస్తే గ్రామం ప్రగతి పథంలో నడుస్తుంది. ఆ ఆలోచనతో ముందుకు సాగుతూ తన సంపాదనలో కొంత మొత్తాన్ని గ్రామాభివృద్ధికి ఖర్చుచేస్తూ గ్రామస్థుల మన్ననలు పొందుతున్నారు... దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన మునుకుంట్ల వెంకట్‌రెడ్డి. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న వెంకట్‌రెడ్డికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు అమెరికాలో ఉంటున్నారు. తన తల్లిదండ్రులు మునుకుంట్ల వీరారెడ్డి-లక్ష్మమ్మల జ్ఞాపకార్థం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం పలు కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. దేవాలయాలు, కమ్యూనిటీ హాల్, పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతూ పలువురి మన్ననలు పొందుతున్నారు. తన సొంత డబ్బులు సుమారుగా రూ.10 లక్షల వరకు గ్రామాభివృద్ధికి ఖర్చుచేసి దాతృత్వాన్ని చాటారు.

కుటుంబ సభ్యుల సహకారంతో...


-మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, కొండభీమనపల్లి



బతుకునిచ్చిన గ్రామానికి ఏదో ఒకటి చేయాలనే తపనే నన్ను ఈ కార్యక్రమాలు చేసేలా పురిగొల్పింది. కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామంలో కమ్యూనిటీహాల్, దేవాలయాలు, పాఠశాలలో తరగతి గదులు నిర్మించాం. గ్రామంలో డిస్పెన్సరీని తన సొంత ఖర్చులతో నిర్మించనున్నా. నాలుగు నెలల క్రితం స్థానిక పాఠశాలలో 170 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశా. ముున్ముందు గ్రామాభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం. మన సంపాదనలో కొంత భాగం ఖర్చుచేసి గ్రామాభివృద్ధికి దోహదపడినప్పుడే కనిపెంచిన గ్రామం రుణం తీర్చుకున్న వాళ్లమవుతాం.



ఎస్సీకాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్



ఆంజనేయస్వామి గుడిలో స్వాముల సౌకర్యార్థం రెండు రేకుల గదులు



పూర్తయిన ఈశ్వరమ్మ దేవాలయం

సొంత డబ్బులతో చేపట్టిన కార్యక్రమాలు

- గ్రామంలో ఎస్సీ కాలనీలో సుమారు రూ.5లక్షల వ్యయంతో తన తండ్రి వీరారెడ్డి జ్ఞాపకార్థం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించారు.
- తన తల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఈశ్వరమ్మ దేవాలయం నిర్మించారు.
- ఈదమ్మ దేవాలయం నిర్మాణం కొనసాగుతోంది.
- గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తరగతి గదుల ఇక్కట్లు తొలగించడానికి రేకులతో రెండు గదుల ఏర్పాటు.
- ఆంజనేయస్వామి, అయ్యప్పస్వాముల కోసం ఆంజనేయస్వామి ఆలయంలో రెండు ప్రత్యేక రేకుల గదుల నిర్మాణం.

మంత్రి మాట.. అభివృద్ధి బాట

- నెల్వలపల్లిలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం
- మంత్రి కేటీఆర్ హామీతో ముందడుగు

'ప్రతి ఇంటా కచ్చితంగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి. ఒక్క గొర్రె పిల్లను విక్రయించినా మరుగుదొడ్డి కట్టుకోవచ్చ'ంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు(కేటీఆర్) ఇచ్చిన పిలుపు చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామస్థుల్లో చైతన్యం తీసుకొచ్చింది. 2015 ఆగస్టు 21న గ్రామజ్యోతి కార్యక్రమంలో మంత్రి ఆ గ్రామంలో పర్యటించారు. మొత్తం 576 ఇళ్లు ఉండగా.. 257 ఇళ్లలో మరుగుదొడ్లు లేవు. స్వచ్ఛ భారత్, జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేశారు. వందశాతం నిర్మాణాలు పూర్తయితే తిరిగి వస్తానని మంత్రి ప్రకటించారు. ఆ పిలుపు అందుకున్న నెల్వలపల్లి నేడు బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పల్లెగా మారింది.

నెల్వలపల్లి(చింతపల్లి), న్యూస్‌టుడే:



2015లో నెల్వలపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

దేవరకొండ నియోజకవర్గంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగిన గ్రామంగా నెల్వలపల్లి గుర్తింపు పొందుతోంది. ఈ పల్లెను మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా అధికారులు ఎంపిక చేశారు. ఇది ఒక్క రోజులో సాధించిన విజయం కాదని చెబుతున్నారు ఆ గ్రామస్థులు. ఆ పల్లెకు మంత్రి కేటీఆర్ మళ్లీ వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు పనులనూ వేగవంతం చేశారు. గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు ప్రజలను చైతన్యం చేశారు. నిర్మాణ పనులకు ఇసుక ట్రాక్టర్ ధర రూ. రెండు వేల నుంచి రూ. మూడు వేల వరకు పలుకుతుండటంతో సర్పంచి చొరవ తీసుకొని కేవలం రూ.600లకే ట్రాక్టర్ ఇసుక ఇప్పించారు. దీనికితోడు గ్రామ పంచాయతీ తీర్మానం చేయడంతో భవంతి, పూరిళ్లు, రేకుల ఇళ్లు, పేదలు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. దీంతో అధికారులు నెల్వలపల్లిని ఓడీఎఫ్(ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ)గా గ్రామంగా ఎంపిక చేశారు.



పూర్తయిన మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న సర్పంచి, వార్డు సభ్యులు

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

-అంగిరేకుల నాగభూషణం, సర్పంచి, నెల్వలపల్లి.



చింతపల్లి మండలంలో నెల్వలపల్లిని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కృషి చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యింది. రోజూ మరుగుదొడ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకు ఉదయం 3 గంటల సమయం కేటాయించాం. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించుకునే విధంగా ప్రజలను చైతన్యం చేస్తున్నాం. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నిర్మల్ పురస్కారం తీసుకువచ్చేందుకు గ్రామస్థులంతా కృషి చేస్తున్నారు.

జిల్లా ఉత్తమ సర్పంచిగా ఎంపిక

నెల్వలపల్లిని సంపూర్ణ మరుగుదొడ్లు ఉన్న గ్రామంగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషించిన సర్పంచి నాగభూషణంను ఇటీవల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ సర్పంచిగా ఎంపిక చేశారు. శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌రావు, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జిల్లా పరిషత్ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం, పురస్కారం అందుకున్నారు.

స్తోమత లేకున్నా.. -బండ్ల ముత్తమ్మ, నెల్వలపల్లి.



నాకు పూరిల్లు ఉంది. మరుగుదొడ్డి నిర్మించుకునే స్తోమతు లేని నాకు మంజూరు కావడంతో ఎలాగైన నిర్మించుకోవాలనుకున్నాను. చేతిలో ఉన్న కొద్దిపాటి డబ్బులకుతోడు మిగతా మొత్తాన్ని ఇతరుల వద్ద తీసుకున్నారు. సర్పంచి ప్రోత్సహించడంతోపాటు అందరికీ ఉంది.. నాకేందుకు ఉండొద్దని మరుగుదొడ్డి నిర్మించుకున్నా.

మంత్రి వచ్చినప్పుడు మంజూరు చేశారు -గున్‌రెడ్డి రాధమ్మ, నెల్వలపల్లి.



మంత్రి కేటీఆర్ గ్రామానికి వచ్చినప్పుడు నాకు మరుగుదొడ్డి మంజూరు చేశారు. నాకు చిన్నపాటి రేకుల ఇల్లు ఉంది. వర్షం వస్తే కురుస్తుంది. గ్రామంలో అందరూ మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు ముందుకు రావడంతో నేనూ నిర్మించుకోవాలనుకున్నాను. ప్రభుత్వం ఇచ్చే డబ్బులకుతోడు నేనూ సొంతంగా కొంత కలుపుకొని మరుగుదొడ్డి కట్టుకున్నా.

ప్రాజెక్టులో పురోగతి

రూ. 2.37 కోట్లతో చేపట్టనున్న శేషిలేటి ఫీడర్ ఛానెల్ పనులు

రెండు భాగాలుగా పూర్తి చేయాలని నిర్ణయం

చండూరు, న్యూస్‌టుడే:

చండూరు, నాంపల్లి మండలంలోని పలు బీడు వారిన భూములకు సాగునీరు అందించేందుకు చేపట్టిన శేషిలేటి ప్రాజెక్టు పనులు నాలుగేళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయాయి. భూ సేకరణలో సమస్యలు, పరిహారం చెల్లించకపోవటం, గుత్తేదారుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలతో 2012లోనే ప్రారంభమైనప్పటికీ నేటికీ అసంపూర్తిగానే ఉండిపోయింది. కొంత వరకు కాల్వ పనులు చేపట్టినప్పటికీ భూనిర్వాసితులు కొంతమంది అడ్డుచెప్పడంతో పనులు చేపట్టకుండా వదిలేశారు. నిధులున్నా ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవటంపై ఇటీవల కాలంలో రైతుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం, అధికారులు ప్రాజెక్టుపైన దృష్టిసారించారు. ఇటీవల కస్తాల గ్రామ రైతులు ఎమ్మెల్యే కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డికి శేషిలేటి ఫీడర్ ఛానెల్ పనులు పూర్తి చేయించాలని కోరారు. స్పందించిన ఆయన వెంటనే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని ఐబీ అధికారులను ఆదేశించారు. ఐబీ ఎస్‌ఈ ధర్మానాయక్ శేషిలేటి ఫీడర్‌ఛానెల్ పనులను ఈనెల 16న పరిశీలించి వెళ్లారు.

అసలేంటి ఈ ప్రాజెక్టు...

నాంపల్లిలోని శేషిలేటి వాగు నుంచి వరద నీటిని కాల్వ ద్వారా చండూరు మండలం కస్తాల గ్రామంలోని మాదవరావు చెరువును నింపాలి. మొత్తం 12 కి.మీ మేర కాల్వ తవ్వాల్సి ఉంటుంది. మధ్యమధ్యలో వాగులు, రోడ్డు మార్గాల్లో వంతెనలు నిర్మించాలి. నాంపల్లి మండలంలోని గానుగుపల్లి, చండూరు మండలంలోని చామలపల్లి, కస్తాల గ్రామాలు ప్రధానంగా ఉన్నాయి. ఇప్పటికే భూ సేకరణ చేపట్టారు. పరిహారం విషయంలో కొంత మంది రైతులు ప్రాజెక్టు పనులకు అడ్డుచెప్పటంతో నాలుగేళ్లుగా ప్రాజెక్టు అసంపూర్తిగా మిగిలిపోయింది.

రెండు భాగాలుగా ప్రాజెక్టు పనులు..

ప్రాజెక్టులో స్వల్పమార్పులు చేయడంతోపాటు ప్రాజెక్టును రెండు భాగాలుగా పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణలోని సమస్యలను వెంటనే పరిష్కారమయ్యేలా ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులతో మాట్లాడాలని ఐబీ ఎస్‌ఈ తన సిబ్బందిని ఆదేశించారు. ఉన్న నిధులతో ప్రాజెక్టు ఆరంభమయ్యే చోట కత్వ నిర్మాణం చేపట్టి అక్కడ నుంచి కాల్వ ద్వారా చామలపల్లి గ్రామంలోని శ్యామ్‌కుంట వరకు నీటిని తీసుకొచ్చి శ్యామ్ కుంటను నింపాలని కార్యచరణ చేపట్టారు.

మొదటి విడతలో వరద నీటితో నింపనున్న శ్యామ్‌కుంట



కత్వ నిర్మించనున్న స్థలాన్ని పరిశీలిస్తున్న ఐబీ అధికారులు



నాలుగేళ్లుగా అసంపూర్తిగా ఉండటంతో గడ్డితో పూడుకుపోయిన ప్రాజెక్టులో భాగంగా తీసిన కాల్వ



రూ. 2.37 కోట్లతో నిర్మాణం

శేషిలేటి ఫీడర్‌ఛానెల్ నిర్మాణానికి ప్రభుత్వం 2012లోనే రూ.2.37 కోట్లు మంజూరు చేసింది. ప్రాజెక్టు నిర్మాణంతో 221 ఎకరాలకు సాగు నీరందరించాలనేది లక్ష్యం. పరోక్షంగా మరికొన్ని వంద ఎకరాలకు సాగునీరు అందుతోంది. గుత్తేదారుడు పనులను చేపట్టినప్పటికీ అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్వల్ప మార్పులు

ప్రాజెక్టు నిర్మాణం నాంపల్లి మండలం జాన్‌తండా వాగులో నిర్మించే కత్వతో ప్రారంభమవుతోంది. కత్వ నిర్మాణాన్ని గతంలో కంటే కొంత ఎత్తుకు పెంచి నీటిని కాల్వ ద్వారా చండూరు మండలం చామలపల్లి గ్రామంలోని శ్యామ్‌కుంటలోకి మొదటగా తీసుకొని రావాలని నిర్ణయించారు. కాల్వ ప్రారంభైన చోట నుంచి కొద్ది దూరం వచ్చిన తర్వాత వాగు ఒకటి ఉండటంతో అక్కడ అక్విడెట్(పై నుంచి ప్రాజెక్టు నీళ్లు, కింద నుంచి వాగు నీళ్లు వెళ్లేలా నిర్మాణం) చేపట్టాలని కొత్తగా నిర్ణయించారు. మొదటి భాగంలో 3.5 కి.మీ మేర కాల్వను విజయవంతంగా చేపట్టిన తర్వాత రెండో భాగంలో శ్యామ్‌కుంట నుంచి కస్తాలలోని మాదవరావు చెరువులోకి నీటిని పంపించేందుకు అసంపూర్తిగా మిగిలిపోయిన కాల్వ పనులను పూర్తి చేస్తారు.

పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి:

ప్రేమ్‌కుమార్, ఐబీ, డీఈ

భూ సేకరణ, గుత్తేదారుడి నిర్లక్ష్యం వంటి కారణాలతో శేషిలేటి ప్రాజెక్టు పూర్తికావటంతో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. ఎస్‌ఈగారి పర్యటనతో ప్రాజెక్టులో కదలిక మొదలైంది. కాల్వ ఏర్పాటు చేసే మార్గంలో స్వల్పమార్పులు చోటు చేసుకుంటున్నాయి. రెండు భాగాలుగా పథకాన్ని పూర్తి చేయాలని నిర్ణయించాం. మొదటి భాగంలో కత్వ నిర్మాణం, అక్విడెట్ నిర్మించి చామలపల్లిలోని శ్యామ్‌కుంటను నీటితో నింపుతాం. ఆ తర్వాత పెండింగ్‌లో ఉన్న కాల్వ పని చేపట్టి మార్చిలోగా ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

హామీలను నెరవేర్చటంలో మోదీ విఫలం: సీపీఎం



నల్గొండలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

పానగల్, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా యేటా 2 కోట్ల ఉద్యోగాలు, ఇతర అంశాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడుతున్న రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను బలహీనపరుస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యహరిస్తున్నారని దుయ్యబట్టారు. 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని, గోసంరక్షణ పేరుతో దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. సయ్యద్‌హాషం, దండెంపల్లి సత్తయ్య, సలీం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, ఉట్కూరి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ పరీక్షల భవన నిర్మాణానికి భూమి పూజ

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. రూ.6.4కోట్లతో పరీక్షల విభాగం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పరీక్షల నిర్వహణ, పేపర్ మూల్యాంకనం, పరీక్షల మెటీరియల్, ధ్రువపత్రాల వితరణ తదితర కార్యక్రమాలు భవిష్యత్తులో ఈ భవనం నుంచే కొనసాగుతాయని వీసీ అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, పరీక్షల నియంత్రణాధికారి ఆకుల రవి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి టి.శివరామ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం ఎదురుచూపులు

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం కోసం పేద వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని టీమాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు మేడి పాపయ్య మాదిగ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన ఆవిర్భావ సభ ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తమకు సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం లభిస్తుందని ఆశించిన పలు వర్గాల ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. తెరాస హయాంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా ఈ నెల 29న భువనగిరిలోని ఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు పైళ్ల ఆశయ్య, కూరపాటి రమేష్, బెల్లి కృష్ణ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేషం, సిర్పంగి స్వామి, బట్టు రాంచంద్రయ్య, కొత్త నర్సింహాస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేడి పాపయ్య మాదిగ

రిజర్వేషన్లు కల్పించినా ప్రయోజనం శూన్యం

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించినా ఫలితం శూన్యమని మైనార్టీ సబ్‌ప్లాన్ రిజర్వేషన్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రిజర్వేషన్ల కల్పనపై అసెంబ్లీలో ఆమోదించడం ప్రయోజనం లేని చర్యన్నారు. వెంటనే గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసి జీవో విడుదల చేయడం ద్వారా మైనార్టీలకు రిజరేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎగ్బాల్, నాయకులు మీర్ ఖాజా అలీ, మగ్బూల్, యూసుఫ్ అలీ, లతీఫ్, అబ్బాస్, మొఖ్తార్ హుస్సేన్, సలీం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహ్మద్ అబ్బాస్

గ్రామీణాభివృద్ధిపై అధ్యయనం

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగుల బృందం శనివారం పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భద్రావతీనగర్ కాలనీలోని చేనేత గృహాలను సందర్శించారు. చేనేత కార్మికుల ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికుల వస్త్రాల తయారీ, మార్కెటింగ్ అంశాలపై ఆరా తీశారు. బృందం కో-ఆర్డినేటర్ ప్రణీత మాట్లాడుతూ హైదరాబాద్‌లోని స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో జనరల్ మేనేజ్‌మెంట్‌లో రెండు వారాల శిక్షణ పొందుతున్న వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు క్షేత్ర పరిశీలన నిమిత్తం ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు.



చిటికీని పరిశీలిస్తున్న ఉద్యోగుల బృందం

23న భువనగిరిలో గోరక్షణ గర్జన

రాజపేట, న్యూస్‌టుడే: భువనగిరిలో హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 23న 'గోరక్షణ గర్జన' సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పబ్బోజు శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానికంగా అంబేడ్కర్ విగ్రహం ఆవరణలో సదరు గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. హిందువులు పూజించే గోవు యొక్క ప్రయోజనాలు, ప్రత్యేకతలు, గోరక్షణ చట్టాలు తదితర అంశాలపై నిపుణులతో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎర్రగోకుల హన్మంతు, పులిగిళ్ల నర్సింహులు, మాడిశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, జగదీశ్, సోమయ్య, మల్లేశ్, మధు పాల్గొన్నారు.

యాదాద్రిలో శ్రావణ సందడి

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం శ్రావణ సందడి నెలకొంది. మాసం ముగియనున్నందున పలు ప్రాంతాలకు చెందిన భక్తులు యాదాద్రీశుడిని దర్శించి మొక్కు పూజలు చేపట్టారు. శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించి ఆశీస్సులు పొందారు. కుటుంబ సభ్యులతో వ్రతాలు చేపట్టిన భక్తులను పూజారులు ఆశీర్వదించారు. వేకువజాము 3 గంటల నుంచే ఆలయ కార్యక్రమాలు తెరకెక్కాయి. విశేష దినం కావడంతో పలు జిల్లాలకు చెందిన యాత్రికులు క్షేత్రాన్ని సందర్శించి హరి హరులను దర్శించారు. శ్రావణ మొక్కుల్లో భాగంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. నిత్యకార్యక్రమాల్లో భాగంగా శ్రీ స్వామి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేన ఆరాధనతో చేపట్టిన కల్యాణోత్సవంలో శ్రీ స్వామి అమ్మవార్లను అలంకరించి గజవాహనోత్సవాన్ని చేపట్టారు. మహామండపంలో సహస్రనామాలతో ఆరాధిస్తూ అష్టోత్తరం కొనసాగింది. పలుచోట్ల నుంచి వచ్చిన యాత్రికులతో ఆలయ వీధులు, మండపాలు రద్దీమయంగా మారాయి. ప్రసాదాల కొనుగోలుకు భక్తులు తిప్పలుపడ్డారు. మండపంలో జరిగే పూజలో పాల్గొనేందుకు భక్తులు బారాలు తీరాల్సి వచ్చింది. క్రమబద్ధీకరణ లేకపోవడంతో పిల్లా పాపలతో వచ్చిన భక్తులు సతమతమయ్యారు.


దైవదర్శనం కోసం సముదాయంలో బారులుతీరిన భక్తులు


జీయర్‌స్వామిని కలిసిన యాదాద్రి ఆలయ ఈవో గీత

జీయర్ స్వామిని కలిసిన ఆలయ ఈవో

యాదగిరిగుట్ట: శ్రావణమాసం ముగింపు సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో గీత శ్రీ త్రిదండి చినజీయర్‌స్వామిని హైదరాబాద్‌లో శనివారం కలిశారు. ఇటీవలే జరిగిన ఆలయ పవిత్రోత్సవాల విశేషాలను స్వామికి వివరిస్తూ క్షేత్ర సందర్శనకు రావాలని ఈవో కోరారు. ఆలయ విస్తరణ పనులపై జీయర్‌స్వామి ఆలయ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. స్వామిజీని కలిసినవారిలో పేష్కార్ భాస్కర్‌శర్మ, పూజారి సురేంద్రచార్యులు తదితరులు ఉన్నారు.

నిత్యరాబడి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఖజానాలో శనివారం వివిధ విభాగాల ద్వారా రూ. 18,00,175 నిత్యరాబడి పద్దు కింద జమయ్యాయని దేవస్థానం ఈవో ఎన్. గీత తెలిపారు. ఈ రాబడిలో ప్రధాన పూజలతో రూ. 1,96,230, ప్రత్యేక దర్శనాలతో రూ. 3,08,400, వ్రతాలతో రూ. 3,39,500, కల్యాణకట్టతో రూ. 62,000, అద్దె గదులతో రూ. 1,24,450,శాశ్వత పూజలు రూ. 16,464, అన్నప్రసాదం విరాళం రూ. 3,303, ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 5,37,600 మిగతావి వివిధ విభాగాల చేకూరాయని ఈవో వివరించారు.

యాదాద్రిలో లక్ష్మణ్ పూజలు

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ శనివారం సాయంత్రం సందర్శించారు. గుట్టలో నిర్వహించిన దళిత రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన బాలాలయాన్ని సందర్శించి దైవదర్శనం చేసుకున్నారు. స్వామిని దర్శించిన ఆయనకు పూజారులు సంప్రదాయంగా శ్రీ స్వామి ఆశీస్సులు అందజేశారు.

ప్రయోగాత్మక బోధనకు ప్రాధాన్యమివ్వాలి

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్, విజ్ఞానభారతి జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ అన్వేషికా ఎక్స్‌పరిమెంటల్ స్కిల్‌టెస్ట్-2017 శనివారం డైట్ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ ఏలే చంద్రమోహన్ మాట్లాడుతూ భౌతికశాస్త్రంలో ప్రయోగాత్మక బోధనకు ప్రాధాన్యమివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎన్‌ఏఈఎస్‌టీ జిల్లా కన్వీనర్ బుర్రి గోపాల్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి. వి. హరికృష్ణ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో శనివారం అండర్-19 విభాగంలో అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు జరిగాయి. డీఐఈఓ డి. హన్మంతరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఆటల వల్ల మానసిక వికాసం సిద్ధిస్తుందని చెప్పారు. క్రీడలను డీఎస్‌డీఓ మక్బూల్ అహ్మద్ ప్రారంభించారు. ప్రిన్సిపల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్యానాయక్, ఎస్. లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న దళిత నాయకులు

‘ప్రభుత్వానివి దళిత వ్యతిరేక విధానాలు’

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, నేరళ్లలో దళితులపై దాడి ఓ పరాకాష్ట అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. శనివారం యాదగిరిగుట్టలోని యాదాద్రి గార్డెన్‌లో నిర్వహించిన భాజపా ఎస్సీ మోర్చా రాష్ట కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు దళితులను ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి, దళితుల ఓట్లు దండుకొని అధికారం చేపట్టాక మోసం చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు కూడా దారి మళ్లిస్తూ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. నేరళ్ల సంఘటనలో బాధితులైన దళితుల పట్ల చిన్నచూపుగా చూస్తు సీఎం మాట్లాడడం హేయమన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణలో తెరాసకు ఏకైక ప్రత్యామ్నాయంగా భాజపా ఎదుగుతోందని, సమష్టిగా కృషి చేస్తూ బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ రామచంద్రరావు, సంఘటన ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత సాంబమూర్తి, ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, కార్యదర్శి జాజుల గౌరి, ఎస్. కుమార్, దొంతిరి శ్రీధర్‌రెడ్డి, బి. ప్రతాప్, గంగరాజు, నాగరాజు, సత్తయ్య, శృతి పాల్గొన్నారు.


హాజరైన ఎస్సీ మోర్చా జిల్లాల ప్రతినిధులు

ఉపాధిహామీ పనులపై కేంద్ర బృందం పరిశీలన

మర్రిగూడ, న్యూస్‌టుడే: మర్రిగూడ మండల పరిధిలో అమలు జరుగుతున్న ఉపాధిహామి పనులకు సంబంధించిన వివరాలను, దస్త్రాలను శనివారం మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సామాజిక ఆడిటర్ ఎస్. సి. జైన్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన పనులు, అభివృద్ధి, లబ్ధిపొందిన ఉపాధి కూలీల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వట్టిపల్లి, భట్లపల్లి గ్రామాలలో ఉపాధిహామి ద్వారా తోటలు పెంచుకున్న రైతులను కలుసుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామి పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ బృందం వెంట ఎంపీడీవో రామకృష్ణశర్మ, డీఆర్‌డీఏ ఏపీడి అమిత్,ఏపీవో రామచంద్రం, రైతులున్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న కేంద్ర బృంద సభ్యులు

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

భారత జాతీయోద్యమం

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ఫ్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేద్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.
ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.
iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).
iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!


రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- బి.రామారావు, నిజామాబాద్



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్స్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.







■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయొలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్స్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- సీఏ పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

రూ.307 కోట్లతో ఎస్టీల రుణాలకు వార్షిక ప్రణాళిక

భువనగిరి, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లాలోని షెడ్యూల్ తెగల సంక్షేమం, ప్రగతి కోసం రూ.307 కోట్లతో వార్షిక ప్రణాళికను రూపొందించినట్లు 'మాడా' ఛైర్మన్ అనితారామచంద్రన్, షెడ్యూల్డు తెగల అభివృద్ధి అధికారి మంగ్తా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.307 కోట్ల రాయితీతో వారి స్వయంఉపాధి కోసం రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత గల గిరిజనులు సెప్టెంబరు 15లోపు ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ-పేమెంట్ పద్ధతిలో ప్రతి లబ్ధిదారుడి ఖాతాలో రాయితీ మొత్తాన్ని జమచేసి వచ్చే ఏడాది జనవరి 31 నాటికి నిర్దేశిత పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.

20 వేల మందితో ఆర్యవైశ్య వన మహోత్సవం నేడు

మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులో ఆదివారం నిర్వహించే ఆర్యవైశ్య వన మహోత్సవానికి ఉమ్మడి జిల్లా నుంచి 20 వేల మందిని ఆహ్వానించామని కన్వీనర్ తిరునగరు మారుతీరావు తెలిపారు. స్థానికంగా శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటిసారి మిర్యాలగూడలో కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఒకరోజంతా ఉల్లాసభరిత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సదస్సు ప్రారంభానికి మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ గుత్తాసుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, పురపాలిక అధ్యక్షురాలు నాగలక్ష్మి సహా ఉమ్మడి రాష్ట్రంలోని ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను ఆహ్వానించామన్నారు. 20 వేల మందికి వసతి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్య కుటుంబాల వారంతా హాజరు కావాలని కోరారు. సమావేశంలో సీనియర్ కౌన్సిలరు తిరునగరు భార్గవ, మిల్లర్స్ అధ్యక్షుడు కర్నాటి రమేష్, రంగా రంజిత్, కుక్కడపు రామ్మూర్తి, కెవిన్.రామ్మూర్తి, నీలా పాపారావు, చీదళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్, చిల్లంచర్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకొరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫీ ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO — ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, **మధ్యాహ్నం:** 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES — ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB — ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD — ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు



పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.

రకాలు: మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంయస్.ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

ఎరువులు : హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను అఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

అంతరకృషి : పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు



వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.


గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

తక్కువ నూనెతో ప్రియమైన వంటలు





ఈనాడు-ప్రియ రైస్‌రిచ్ ఆధ్వర్యంలో వంటల తయారీ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న ప్రియ ఫుడ్స్ తెలంగాణ రీజియన్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రాజయ్య, చిత్రంలో 'ఈనాడు' సూర్యాపేట యూనిట్ మేనేజర్ వెంకటపతిరావు, వంట శిక్షకురాలు ఘట్టమనేని నైని, ప్రియ రైస్‌రిచ్ వంట నూనె సూర్యాపేట డిస్ట్రిబ్యూటర్ ధనలక్ష్మి, తదితరులు

'ఈనాడు-ప్రియ రైస్‌రిచ్ గోల్డ్' ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

సూర్యాపేట అర్బన్, న్యూస్‌టుడే: ఓట్స్ మూంగ్ దాల్ టిక్కీ, సోయా చంక్స్ కర్రీ, స్పినాచ్, కార్న్ చీజ్ శాండ్‌విచ్, జోద్‌పురి వెజ్ పలావ్ లాంటి వంటల రుచిని ఆస్వాదించాలంటే రెస్టారెంట్లు, హోటళ్లకు వెళ్లాల్సిందే. అలాంటి రుచికరమైన వంటలను తక్కువ నూనెతో తయారు చేయటం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై శనివారం సూర్యాపేటలోని మమత బ్యాంకెట్ హాల్‌లో 'ఈనాడు- ప్రియ రైస్‌రిచ్ గోల్డ్' అధ్వర్యంలో ఉచిత శిక్షణ నిర్వహించారు. రుచికరమైన వంటకాల తయారీపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 'ఈనాడు' సూర్యాపేట యూనిట్ మేనేజర్ జి.వెంకటపతిరావు, ప్రియ వంట నూనెల తెలంగాణ ఇన్‌ఛార్జి బి.రాజయ్య, వంటల తయారీ నిపుణురాలు ఘట్టమనేని నైని, ప్రియ రైస్‌రిచ్ గోల్డ్ వంట నూనె సూర్యాపేట డిస్ట్రిబ్యూటర్ స్వామి ధనలక్ష్మి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ఈనాడు' యూనిట్ మేనేజర్ జి.వెంకటపతిరావు మాట్లాడుతూ.. సూర్యాపేటలోని మహిళలకు తక్కువ నూనెతో రుచికరమైన వంటలు నేర్పించాలనే ఉద్దేశంతో ఏటా కొత్త కొత్త వంటకాల తయారీపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలకు అవసరమైన ఎన్నో విలువైన సూచనలు, సలహాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రియ వంటనూనెల తెలంగాణ ఇన్‌ఛార్జి బి.రాజయ్య మాట్లాడుతూ.. మార్కెట్‌లోకి ఎన్నో రకాల వంట నూనెలు వస్తున్నప్పటికీ నమ్మకానికి, నాణ్యతకు మారుపేరైన ప్రియను తెలుగు ప్రజలందరూ ఆదరిస్తున్నారని చెప్పారు. 35 ఏళ్లుగా నాణ్యతలో రాజీ లేకుండా సంస్థ ముందుకు సాగుతోందన్నారు. వంటల తయారీ నిపుణురాలు ఘట్టమనేని నైని వివిధ రకాల వంటలను తయారు చేసి చూపించారు. మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రద్ధగా తయారీ విధానాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వంటల తయారీపై శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు ఘట్టమనేని నైని

బహుమతుల ప్రదానం


వంటల తయారీపై ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణకు హాజరైన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. శిక్షణకు హాజరైన మహిళలు, యువతుల్లో నలుగురిని లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఎంపికైన వారిలో రమ, వాణి, వైహిదాబేగం, స్వప్న ఉన్నారు.



బహుమతులతో లక్కీ డ్రా విజేతలు



హాజరైన మహిళలు



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో ఛాయా చిత్రాల పోటీ నిర్వహించారు. 'తెలంగాణ పండగలు' విభాగంలో ప్రోత్సాహక బహుమతికి ఎంపికై శనివారం హైదరాబాద్‌లో సమాచార, పౌరసంబంధాల కమిషనర్ నవీన్ మిట్టల్, తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న 'ఈనాడు' సూర్యాపేట ఫొటోగ్రాఫర్ సిరిపురం రవీందర్.

ఈనాడు ఫొటోగ్రాఫర్‌కు పురస్కారం

బీఈడీ పరీక్షల నిర్వహణకు పచ్చజెండా


'ఈనాడు' కథనానికి స్పందన

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: బీఈడీ పరీక్షల నిర్వహణలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం అధికారుల నిర్లక్ష్యంపై 'ఏం జరుగుతుందో.. ఏమవుతుందో..' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు బీఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు సంబంధించిన ఫీజు నోటిఫికేషన్‌ను శనివారం విడుదల చేశారు. ఈనెల 28లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు. సెప్టెంబర్‌లో పరీక్షలను నిర్వహించనున్నారు. బీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు సైతం త్వరలో నిర్వహించనున్నారని సమాచారం.

పోచంపల్లి వస్త్రాలతో తళుక్కుమన్న రష్మీఠాకూర్



సౌత్ మిస్ ఇండియాలో పోటీల్లో న్యాయనిర్ణేతగా పాల్గొన్న రష్మీఠాకూర్



పోచంపల్లి వస్త్రాలతో రష్మీఠాకూర్

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: చేనేత పార్క్ వస్త్రాల ప్రచార కర్త, మిస్ ఏషియా ఇంటర్నేషనల్ రష్మీఠాకూర్ ఈ నెల 18న కేరళలో జరిగిన సౌత్ మిస్ ఇండియా పోటీలకు న్యాయనిర్ణేతగా పోచంపల్లి వస్త్రాలను ధరించి హాజరైనట్లు చేనేత పార్క్ ఛైర్మన్ కడవేరు దేవేందర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రష్మీఠాకూర్ ఇటీవల చేనేత పార్క్‌ను సందర్శించిన సందర్భంగా పోచంపల్లి వస్త్రాలను ధరించి హాజరవుతానని చెప్పిందని గుర్తుచేశారు. అన్నట్లుగానే ప్రముఖ డిజైనర్ తనూజ నిమ్మగడ్డతో డిజైన్ చేయించి వస్త్రాలను ధరించినట్లు తెలిపారు. పోచంపల్లి వస్త్రాలకు మంచి ఆదరణ లభిస్తుందని ఆమె తెలిపిందన్నారు.